మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

మంగళవారం 13 ఫిబ్రవరి 2024 పేజీలు 8

## 'ప్రజావాణి' ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించండి : కలెక్టర్



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** సోమవారం కలెక్టర్ కార్యాలయా హాలులో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా పరిధిలోని వివిధ గ్రామాల నుండి వచ్చిన ప్రజల ద్వారా 12 ఫిర్యాదులు అందాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఫిర్యాదులను పరిశీలించి,ఆయా శాఖల అధికారులకు అందజేశారు. నేడు వచ్చిన 12 ఫిర్యాదుల్లో 9 ఫిర్యాదులు భూ సమస్యలపై వచ్చినవే కాగా ఒకటి నీటిపారుదల శాఖకు, ఒకటి వ్యవసాయ శాఖకు, మరొకటి డిఆర్‌డిఓ శాఖలకు సంబంధించిన ఫిర్యాదులు ప్రజల నుండి వచ్చాయి. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ కుమార్ దీపక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ సీతారామారావు, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పాలమూరులో ఇక సంక్షేమ పాలన

## - ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్‌నగర్, మేజర్ న్యూస్:** ఇక నుంచి కౌన్సెల్ సభ్యులు ప్రజా సంక్షేమం కోరి పనిచేస్తారు అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ నూతన చైర్మన్ ,వైస్ చైర్మన్ ఎన్నిక అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా మహబూబ్‌నగర్ మున్సిపాలిటీలో అభివృద్ధి ఏమాత్రం జరగలేదు అని, ప్రజా సంక్షేమం కోసం ఏనాడూ సమగ్రమైన చర్చ జరగలేదని, ప్రజల అవసరాలు తీర్చే ప్రయత్నం మున్సిపాలిటి కౌన్సిల్ పరిగణనలోకి తీసుకోలేదని, నామమాత్రంగా నడిచిందని, ప్రజల సమస్యల్ని గాలికి వదిలేసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నూతనంగా ఎన్నికైన మహబూబ్ నగర్ మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్ లను అందరికీ పరిచయం చేస్తూ ఆయన మాట్లా డారు. మంచి అహ్లాదకరమైన వాతావరణం లో చైర్మన్ మరియు వైస్ చైర్మన్ ఎన్నిక ప్రజాస్వామ్య బద్ధంగా నిర్వహించడం జరిగింది అని ఆయన తెలిపారు. ఈ రోజు జరిగిన మహబూబ్‌నగర్ మున్సిపల్‌చైర్మన్ ఎన్నికలో బిఆర్ఎస్ కౌన్సిలర్లుతో సహా వివిధ పార్టీల కౌన్సిలర్లు సహకరించారని, అందుకు సహకరించిన అన్ని పార్టీల కౌన్సిలర్లకు ధన్యవాదాలు తెలిపారు. ఆనంద్ గౌడ్‌కి అనుభవం మరియు పట్టణ సమస్యల పై అవగాహన కలిగి ఉన్నారని, ప్రజలకు సేవ చేయాలనే చిత్తశుద్ధి పట్టుదల కలిగిన వ్యక్తి అని, కాంగ్రెస్ పార్టీ తరుపున ఈ రోజు ఏకగ్రీవంగా మున్సిపల్ చైర్మన్‌గా ఎన్నికైనారని, అలాగే గత మూడు పర్యాయాలు మహబూబ్‌నగర్ మున్సిపాలిటీలో కౌన్సిలర్‌గా ఎన్నికై ఎంతో అనుభవం

మిగతా 2లో

# ఈవీఎంలఫస్ట్ లెవెల్ చెకింగ్

## - తనిఖీ చేసిన జిల్లా అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్



**గద్వాల మేజర్ న్యూస్:** ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ (ఈవీఎంల) ఫస్ట్ లెవెల్ చెకింగ్ కోనసాగుతున్న ప్రక్రియను తనిఖీ చేసిన జిల్లా అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్. సోమవారం జిల్లా కల్లెక్టరేట్ కార్యాలయంలో జరుగుతున్న ఎలక్ట్రానిక్ యంత్రాలకు మొదటి లెవల్ చెకింగ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు రానున్న పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్, సుమారు (826) ఈవీఎంలు బ్యాలెట్ యూనిట్స్, (769) కంట్రోల్ యూనిట్స్, (930) వివి ప్యాట్స్ మొదటి లెవల్ చెకింగ్ పూర్తి చేయడం జరిగిందని, రెండు రోజుల్లో మిగిలిన ఈవీఎంల తనిఖీ పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు. ఈసీఐఎల్ ఇంజనీర్ల 7 మంది బృందం ఆధ్వర్యంలో ఫస్ట్ లెవెల్ చెకింగ్ ప్రక్రియ జరుగుతుందని అన్నారు. ఎఫ్ఎల్‌సి ముగిసిన వెంటనే గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిదుల సమక్షంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల పనితీరును ప్రయోగాత్మకంగా పరిశీలించేందుకు వీలుగా ర్యాండం పద్ధతిన

మిగతా 2లో

# నిబంధనలకు లోబడి ప్రైవేటు ఆసుపత్రులు పనిచేయాలి

## - అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** ప్రైవేట్ ఆసుపత్రులు, పరీక్ష కేంద్రాలు, స్కానింగ్ సెంటర్లు క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ - 2010 కు లోబడి పనిచేయాలని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ ఆదేశించారు. సోమవారం ఐ.డి. ఓ.సి కాన్ఫరెన్స్ హాల్లో ప్రయివేట్ ఆసుపత్రుల రిజిస్ట్రేషన్, జిల్లా స్థాయి కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. జిల్లాలోని ఆరు ఆసుపత్రులు, ఒక పరీక్ష కేంద్రం దయాగ్నొస్టిక్ సెంటర్ కు దరఖాస్తు చేసుకోగా అదనపు కలెక్టర్ ఆధ్వర్యంలో కమిటీ పరిశీలన చేసింది. అమ్మ హాస్పిటల్ వనపర్తి (రెన్యువల్), లక్ష్మి మహాదేవ హాస్పిటల్ పెబ్బర్, లక్ష్మి నరసింహ క్లినిక్ అండ్ దయాగ్నొస్టిక్ సెంటర్ ఘనపూర్, ప్రసన్న పాలిక్లినిక్ వనపర్తి, మైక్రో ల్యాబ్ దయాగ్నొస్టిక్ సెంటర్ వనపర్తి, అయార పాలి క్లినిక్ వనపర్తి, ఆదిత్య చిన్నపిల్లల ఆసుపత్రి ఆత్మకూరు దరఖాస్తులు చేసుకున్నారు. ఇందులో అమ్మ హాస్పిటల్ గడువు తీరిన బయో మెడికల్ వేస్టేజ్ ధృవీకరణ పత్రం సమర్పించటంతో కమిటీ పెండింగ్ లో పెండింగ్లో పెట్టింది. ప్రసన్న పాలి క్లినిక్ వనపర్తిని సైతం సరైన డాక్టర్, సిబ్బంది లేరని పెండింగ్ లో పెట్టడం జరిగింది. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రులు నిబంధనలను తూ.చ తప్పకుండ పాటించాలన్నారు. సకాలంలో రెన్యువల్ కు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి జయచంద్ర మోహన్, పట్టణ సీఐ నాగభూషణ రావు, ఇతర డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# పదిలో 100% ఫలితాలు సాధించాలి

## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**నారాయణపేట మేజన్యుస్ :** విద్యాశాఖతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో మాట్లాడుతూ 10వ తరగతి విద్యార్థుల ఫలితాలు మెరుగుపరిచేందుకు కృషి చేస్తున్న ఉపాధ్యాయులనుఅభినందించారు.విద్యార్థుల ప్రాక్టీస్ మెరుగైన ఫలితాలు అందిస్తుందని, అదేవిధంగా ఈ విద్యా సంవత్సరం నిర్వహించిన పానల్ ఇన్స్పెక్షన్ వల్ల లక్ష్యాత్మక బోధన అలవడిందని ప్రశంసించారు.ప్రాథమిక స్థాయిలోనూ విద్యాసంవత్సరం ప్రారంభంలో ఉన్న ఉత్సాహాన్ని కొనసాగిస్తూ చివరిలో కూడా 40 రోజుల ప్రత్యేక ప్రణాళిక స్పెషల్ యాక్షన్ ప్లాన్ అమలు పరచాలని అన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థి స్థాయి కనుగుణంగా ప్రణాళికలు రూపొందించి అమలుపరచాలని ధారాళంగా చదవడం మాత్రమే కాకుండా, చదివింది అర్థం చేసుకొని సొంతమాటల్లో రాయగలడం సామర్థ్యం గా పరిగణించాలని, ఒకటి రెండు తరగతులకు జాలి ఫోనిక్స్ ను మరింత ఫలవంతంగా అమలుపరచాలని రెండవ తరగతిలోని ప్రతి విద్యార్థి ఆంగ్ల పదాలను వాక్యాలను అనర్గళంగా చదవగలగాలని కోరారు. 3,4,5 తరగతులకు సిలబస్ తో బాటుగా విద్యార్థి వారీగా సొంతంగా చదివే సామర్థ్యం రావాలని, ఉపాధ్యాయులు కూడా పుస్తకపఠనం చేస్తూ, విద్యార్థులకు మారదర్శకంగా ఉండాలని విద్యార్థులకు చదవడం ఒక అలవాటుగా మార్చాలని అన్నరు. సమీక్షలో డీ ఈఓ అబ్దుల్ ఘని, సెక్టరల్ అధికారులు పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com
మంగళవారం
13 ఫిబ్రవరి 2024

## పాలమూరులో ఇక సంక్షేమ పాలన

(మొదటిపేజీ తరువాయి)

ఉన్న వ్యక్తి షబ్బీర్ అలీ వైస్ చైర్మన్‌గా ఎన్నికైనట్లు ఆయన తెలిపారు. ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సిన కౌన్సిలర్లు ఇన్నాళ్లు ప్రజలకు ఏవిధమైన సేవ చేయలేకపోయారని, ఇక నుంచి అలాంటి పరిస్థితులు లేకుండా మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ కౌన్సిల్ లో ప్రజల సమస్యలను కూలంకుషంగా చర్చించి, ప్రతివార్డులో పర్యటించి రోడ్, డ్రైనేజీ వ్యవస్థ మంచినీరు, వీది దీపాలు ఏర్పాటు ఇంకా ప్రజలకు కావాల్సిన అనేక అవసరాలను ఎప్పటికప్పుడు తీర్చేందుకు ప్రతి కౌన్సిల్ సభ్యుడు పనిచేస్తారని ఆయన తెలిపారు. మార్పు కావాలని ప్రజలు కోరుకున్నారని, వారి అభీష్టం మేరకు ఆ మార్పు కోసం మహబూబ్ నగర్ ప్రజల కోసం మహబూబ్ నగర్ అభివృద్ధి కోసం వివిధ పార్టీలలో ఉన్న వారు అందరూ కాంగ్రెస్ పార్టీ జెండా క్రిందకు ఈరోజు రావడం చాలా సంతోష దాయకం అని ఆయన చెప్పారు. ఇప్పుడు ఉన్న కౌన్సిల్ ప్రజా శ్రేయస్సు కోసం, ప్రజా సమస్యలపైన మాత్రమే మా సభ్యుల దృష్టి ఉంటుందని, సిద్ధాంత పరమైన విమర్శలు మాత్రమే ఉంటాయని, వ్యక్తిగత విమర్శలకు తావు ఉండదు అని ఆయన స్పష్టం చేశారు. పార్టీలకు అతీతంగా ప్రతి మున్సిపల్ వార్డు అభివృద్ధి కి కృషి చేస్తామని ఆయన చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి మన మహబూబ్ నగర్ జిల్లా బిడ్డ కాబట్టి అధిక నిధులు మంజూరు చేయించి, మహబూబ్ నగర్ మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం అని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, వైస్ చైర్మన్ షబ్బీర్ అలీ, హర్షవర్ధన్ రెడ్డి, ఎన్ పి వెంకటేష్, చంద్రకుమార్ గౌడ్, సిజె బెనహర్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## ఈవీఎంలఫస్ట్ లెవెల్ చెకింగ్

(మొదటిపేజీ తరువాయి)

మాక్ పోల్ నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. పూర్తి పారదర్శకంగా వ్యవహరిస్తూ, నిబంధనలు తూ.చ తప్పకుండ పాటించాలని, ఓటింగ్ యంత్రాల విషయంలో అన్ని జాగ్రతలు తీసుకోవాలని అన్నారు. అదనపు కలెక్టర్‌తో పాటు తహసిల్దార్‌లు మంజుల, ధనుంజయ, నరేష్, చైత్యన్య, ఎన్నికల సిబంది తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయికరేటే కుంగ్‌ఫులో విద్యార్థులు ప్రతిభ గోల్డ్ మెడల్



**గోపాలపేట మేజర్‌న్యూస్:** హైదరాబాద్ సరూర్నగర్ ఇండోర్ స్టేడియంలో జరిగిన మూడవ జాతీయస్థాయి కరేటే కుంగ్ ఫు పోటీలో గోపాల్పేట ఏదుట్ల నాగపూర్ గ్రామ విద్యార్థులు ప్రతిభ కనబరిచి బెల్టులు గోల్డ్ మెడల్ సాధించినట్లు మాస్టర్ సురేందర్ తెలిపారు గోపాల్పేటకు చెందిన ఆరుగురు విద్యార్థులు పాల్గొనగా నలుగురు గోల్డ్ మెడల్ 1 సిల్వర్ గెలుచుకున్నారు మండల పరిధిలోని ఏదుట్ల గ్రామానికి చెందిన ఐదుగురు విద్యార్థులు పాల్గొనగా మూడు గోల్డ్ మెడల్స్ రెండు సిల్వర్ సాధించారు నాగపూర్ వివేకానంద స్కూల్ విద్యార్థులు పాల్గొనగా స్పైరింగ్ విభాగంలో ఐదుగురు కాటాస్ లో 15 మంది గోల్డ్ మెడల్స్ నలుగురు సిల్వర్ మెడల్స్ సాధించినట్లు తెలిపారు ఈ పోటీలు మాస్టర్ శ్రీరాములు ఆధ్వర్యంలో నిర్వహించారు ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మాస్టర్లు డి రాజు నిఖిల్ యాదవ్ సంధ్యారాణి భాను ప్రకాష్ అభినందించారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో 8 మందికి జైలు శిక్ష 12 మందికి జరిమానాలు - ఎస్సై ఏ నాగరాజు



**అల్లంపూర్ మేజర్ న్యూస్:** డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన 20 మందిలో 8 మందికి జైలు శిక్ష 12 మందికి జరిమానాలు విధించినట్లు అలంపూర్ ఎస్సై తెలిపారు. జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న అలంపూర్ ఎస్సై ఏ నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం సోమవారం రోజు అల్లంపూర్ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి కమలాపురం కవిత 8 మందికి జైలు శిక్ష 12 మందికి జరిమానాలు విధించడం జరిగిందని అలంపూర్ ఎస్సై ఏ నాగరాజు తెలిపారు. ఎనిమిది మందికి జైలు శిక్షతోపాటు రెండు వేల రూపాయలు జరిమానా విధించేయడం జరిగిందని అలాగే 12 మందికి జరిమానాలు విధించి మరోసారి మద్యం సేవించకుండా గా ఉండాలని ఎస్సై వారికి సూచించారు. మద్యం వల్ల జరిగే ప్రమాదాలు అనేకం ఉన్నాయని ఈ ప్రమాదల నివారణను అరికట్టడానికి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ మద్యం సేవించకుండా తమ కుటుంబాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఎస్సై నాగరాజు ఈ సందర్భంగా అలంపూర్ మండలంలోని ఆయా గ్రామాల ప్రజలకు అల్లంపూర్ మున్సిపాలిటీ ప్రజలకు ప్రత్యేకంగా సూచించారు.

# అచ్చంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

### - రైతులకు సకాలంలో ప్రభుత్వం గిట్టుబాటు ధర ప్రకటిస్తే దాడి జరిగేది కాదు
### - బిఆర్ఎస్ పార్టీ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు గువ్వల బాలరాజు



**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** అచ్చంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ అరుణపైన జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని బిఆర్ఎస్ పార్టీ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు అచ్చంపేట మాజీ శాసనసభ్యులు డాక్టర్ గువ్వల బాలరాజు అన్నారు. సోమవారం ఆయన వీడియో సందేశం ద్వారా మాట్లాడుతూ ప్రభుత్వమే కనుక సకాలంలోస్పందించి రైతులు తీసుకువచ్చిన ధాన్యానికి గిట్టుబాటు ధర ప్రకటించి ఉండి ఉంటే ఈ ఘటన జరిగేది కాదని పేర్కొన్నారు ఈ దాడిపై కొంతమంది మాట్లాడుతూ ఇది ఇతర పార్టీలు వారు చేశారన్న మాటలపై మండిపడ్డారు. ఇది ప్రభుత్వంపై వ్యతిరేకతతోనే దాడి జరిగిందని, ప్రజాపాలన పేరు చెప్పి ప్రజలను నమ్మించి మోసం చేస్తున్నారన్నారు ఈరోజు ప్రభుత్వం చేయాల్సిన విధి వెంటనే ఈ ఘటనకు సంబంధించి కారకులైన వారిని వెలికి తీసి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతుల పండించిన పంటకు ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించలేదని కోపంతో రైతులు ఆగ్రహానికి గురి కావడం జరిగిందని, ప్రభుత్వం వెంటనే స్పందించి రైతన్నలకు గిట్టుబాటు ధర కల్పించాలన్నారు.నిన్న ఈ దాడి జరిగిన సమయంలో స్థానిక శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అచ్చంపేట నియోజకవర్గంలో పలు కార్యక్రమాల్లో పాల్గొని, దాడి జరిగిన ప్రాంతానికి వెళ్లకపోవడం శోచనీయమన్నారు. ఘటనకు సంబంధించిన దానిపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని, మార్కెట్ చైర్మెన్ కు జరిగిన అవమాన విషయంలో ప్రభుత్వం క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## అంతర్జాతీయ కరాటే పోటీలో అల్లంపూర్ హరిజనవాడ జడ్.పి.హెచ్.ఎస్ విద్యార్థులు



**అల్లంపూర్ మేజర్‌న్యూస్:** హైదరాబాదులో జరిగిన అంత ర్జాతీయ కరాటే పోటీలు జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ హరిజనవాడ జడ్పిహెచ్ఎస్ విద్యార్థులు బహుమతులను గెలుపొందారు. ఈ పోటీలలో ఒక గోల్డ్ మెడల్ 5 కాంస్య పథకాలు మూడు రజిత పథకాలు విజయం సాధించడం జరిగిందని సోమవారం రోజు జడ్పీహెచ్ఎస్ హరిజనవాడ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాగరాజు ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులను పిఈటిని ఘనంగా సన్మానించారు. అంతర్జాతీయ స్థాయిలో కరాటే పోటీలలో గెలుపొందిన విద్యార్థులను ప్రత్యేకంగా పాఠశాల ఉపాధ్యాయులు వివిధ రాజకీయ పార్టీల నాయకులు ప్రజలు విద్యార్థులను పాఠశాల సిబ్బందిని పిఈటిని ప్రధానోపాధ్యాయుని అభినందించారు. ఈ కార్యక్రమంలో సిఆర్‌పి ఈదన్న తదితరులు ఉన్నారు.

## కోయిలకొండ మండల ట్రస్మా అధ్యక్షులుగా నరేందర్




**కోయిలకొండ మేజర్ న్యూస్:** కోయిలకొండ మండల ట్రస్మా అధ్యక్షులుగా శ్వేతా విద్యా మందిర్ హై స్కూల్ చైర్మన్ నరేందర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన మండల ట్రస్మా అధ్యక్షులు నరేందర్ మాట్లాడుతూ, ప్రైవేటు పాఠశాలల యజమాన్యానికి అందుబాటులో ఉండి ఏ సమస్య వచ్చినా ఆదుకుంటానని ఆయన తెలిపారు. అదేవిధంగా ప్రైవేటు పాఠశాలలో ఎదుర్కొంటున్న సమస్యల గురించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి తమ వంతు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ట్రాస్మా అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులకు, జిల్లా ట్రస్మ అధ్యక్షులకు మండల ప్రైవేటు పాఠశాలల యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు.

## ఎస్సైను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు




**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి డివిజన్ పరిధిలోని ఊరుకొండ మండల ఎస్సైగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన వీరబాబు ను సోమవారం కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ సమీ, ఎస్టీ సెల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోపి నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు వినోద్ తదితరులు ఉన్నారు.

## అంగన్ వాడి కేంద్రాన్ని పట్టించుకోని కార్యకర్త - ఇబ్బందులు పడుతున్న చిన్నారులు



**రాజాపూర్, మేజర్ న్యూస్ :** రాజాపూర్ మండలంలోని అగ్రహారం పొట్లపల్లి గ్రామం లో గల అంగన్వాడి కేంద్రాన్ని ఆ కేంద్రం అంగన్వాడీ కార్యకర్త హంసమ్మ పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. శనివారం రోజున అంగన్వాడి కేంద్రానికి కార్యకర్త హంసమ్మ రాలేదని అలాగే సోమవారం కూడా అంగన్వాడి సెంటర్ తీయలేదని గ్రామస్తులు పేర్కొన్నారు. అంగన్వాడి సెంటర్ తీయకపోవడంతో విద్యార్థులు ఆరుబయటే వేచి చూస్తున్నారని వారు పేర్కొంటున్నారు. అలాగే గత కొన్ని రోజుల నుంచి సక్రమంగా గుడ్లు కూడా ఇవ్వడం లేదని వారు ఆరోపిస్తున్నారు. సంబంధిత అధికారులు చొరవ తీసుకుని అంగన్వాడి కేంద్రాన్ని ప్రతిరోజు తీసే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

## కబ్జా జోలికొస్తే నీ అంతు చూస్తాం



**ధన్వాడ మేజర్ న్యూస్:** ధన్వాడ మండల కేంద్రంలో మేము కబ్జా చేసిన భూముల జోలికి వస్తే నీ అంతు చూస్తామని నన్ను బెదిరించారని ధన్వాడ యువకమండలి సలహాదారు సాకలి రాజు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండల కేంద్రము లోనీ పాఠశాల. కళాశాల క్రీడా ప్రాంగణం కబ్జాకు గురి అయిన విషయాన్ని మండల,జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లిన యువకమండలి సభ్యులను కాబ్జా దారులు బెదిరింపులకు గురి చేస్తున్నారని అన్నారు. కబ్జాలో ప్రధాన పాత్ర పోషించిన వారిలో ఒకరైన రజక సంఘం అధ్యక్షులు ఆదివారం నాడు యువకమండలి సలహాదారు అయిన నన్ను కబ్జాదారులం మేము 25 మందిమి ఉన్నాము నిన్నూ చంపుతాము, నీ ఇంటినీ ధ్వంసం చేసి నిన్నూ అడక్కుతినేలా చేస్తామని, కులబహిస్కరణ చేస్తాం అని,డబ్బులు ఎంతైనా పరవాలేదు కానీ నిన్నుమత్రం వదలమని, చేతబడి చేస్తానని, అనరాని పదజాలంతో దూషించి బెదిరించడం జరిగిందన్నారు. ప్రభుత్వ ఆస్తులుఅన్యాక్రాంతమవుతుంటే వాటిని కాపాడాలని జిల్లా అధికారులకు తెలపడమే మేము చేసిన తప్ప అని ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్ లో నాకు ఏమైనా జరుగుతే కబ్జాదారులదే భాధ్యత అని అన్నారు.

## కుక్కల దాడిలో 40 గొర్రెల మృతి - మూడు లక్షల ఆస్తి మేర నష్టం



**ఉండవెల్లి మేజర్ న్యూస్:** ఉండవెల్లి మండలంలోని కంచుపాడు గ్రామ పంచాయతీ పరిధిలో కుక్కల దాడిలో 40 గొర్రెలు మృతి చెందాయి. బాధిత కాపరులు గొల్ల ఆంజనేయులు, తెలిపిన మేరకు సోమవారం గొర్రెల మందలో నిద్రిస్తున్న మల్లప్ప, చంద్ర లేచి ఇంటి కి వెళ్లారు. సోమవారం మద్యాహ్నం గొర్రెలు మేపి మందలోకి వచ్చి చూడగా 40 గొర్రెలు మత్యువాతపడ్డాయి. మరో పది గొర్రెలు తీవ్రంగా గాయాలతో కొట్టుమిట్టాడుతున్నాయి. కుక్కల దాడిలోనే గొర్రెలు మృతి చెందినట్లుగా అక్కడి ఆనవాళ్లను బట్టి స్థానికులు నిర్ధారించారు. దాదాపు రూ.3 లక్షల మేర నష్టం వాటిల్లినట్లు కాపరులు వాపోయారు.

## మార్కెట్ యార్డును సందర్శించిన సిపిఎం నాయకులు



**కల్వకుర్తి మేజర్ న్యూస్:** పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డును సోమవారం సిపిఎం నాయకులు సందర్శించి రైతులతో మాట్లాడారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని రైతులను దగా చేస్తే ఊరుకునే సమస్యే లేదని సిపిఎం నాయకులు హెచ్చరించారు, మార్కెట్లో రైతులకు అన్ని రకాల వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు, మంచినీరు, రాత్రి పడుకోవడానికి రెస్ట్ రూమ్ లు ప్రభుత్వం ఏర్పాటు చేయాలని కోరారు, రైతులకు ఎలాంటి సమస్య ఉన్న రైతులందరూ కలిసికట్టుగా పాలకవర్గంతో కొట్లాడి సమస్యలు పరిష్కరించు కోవాలని సూచించారు. రైతులకు సిపిఎం అండగా ఉంటుందని ఎవరు అధైర్య పడొద్దని తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు బి, ఆంజనేయులు, ఏపీ మల్లయ్య, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బాల్ రెడ్డి, మండల అధ్యక్షులు కృష్ణారెడ్డి, రైతులు శ్రీనివాసులు, భాస్కర్ తదితరులు ఉన్నారు.

## శ్రీ తిమ్మప్ప స్వామి దేవాలయం దర్శించుకున్న ఎమ్మెల్యే సోదరి, తల్లి



**గద్వాల మేజర్ న్యూస్:** ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని సోమవారం గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి తల్లి రేవతమ్మ, అక్క విశాలా శేష రెడ్డిలు సందర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి ఆలయం అర్చకులు రమేష్ స్వాగతం పలికి దేవాలయంలో అర్చనలు నిర్వహించారు. దేవాలయంలో గోశాల సంరక్షణ నిధి కింద విశాల శేష రెడ్డి రూ.50,001 విరాళం క్రింద బ్యాంకులో ఫిక్స్ చేసిన బాండ్ ను అర్చకులకు అందజేశారు.

## షార్ట్ బాల్ వరల్డ్ కప్ కు సెలెక్ట్ ఐనా క్రీడాకారునికి సన్మానించిన ఎమ్మెల్యే తనయుడు



**గద్వాల మేజర్ న్యూస్:** గద్వాల జిల్లాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ధరూర్ మండలం చింతరేవుల గ్రామానికి చెందిన క్రీడాకారుడు మంజునాథ్ ని షార్ట్ బాల్ వరల్డ్ కప్ కు సెలెక్ట్ ఐనా క్రీడాకారిని ఎమ్మెల్యే తనయుడు సాయి సాకేత్ రెడ్డి శాలువా కప్పి సత్కరించి ప్రోత్సాహకాన్ని అందించారు. భవిష్యత్తులో ఇదేవిధంగా జాతీయ అంతర్జాతీయ స్థాయిలో తమ క్రీడా నైపుణ్యత ను ప్రదర్శించి మీ ప్రాంతానికి మీ తల్లిదండ్రులకు గద్వాల నియోజకవర్గానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకొచ్చే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు భగీరథ వంశీ, వెంకటేష్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అయిజలో కొనసాగుతున్న గృహ జ్యోతి దరఖాస్తుదారుల వివరాల నమోదు కార్యక్రమం



**అయిజ మేజర్‌న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టబోతున్న గృహ జ్యోతి పథకంలో భాగంగా 2 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ కోసం గతంలో ప్రజాపాలనలో దరఖాస్తు తీసుకున్న ప్రభుత్వం ప్రస్తుతం దరఖాస్తుదారుల్లో అర్హుల కొరకు వెరిఫికేషన్ ప్రక్రియ కొనసాగిస్తున్న విషయం తెలిసినదే అయితే సోమవారం రోజు ఐజ పట్టణ కేంద్రంలో గృహజ్యోతి పథకంలో భాగంగా దరఖాస్తు చేసుకున్న విద్యుత్ వినియోగదారుల వివరాలను వారి ఇంటికి వెళ్లి నమోదు చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యుత్ వినియోగదారుడు సకాలంలో ఇంతవరకు బిల్లు చెల్లించి సహకరించినందుకు కృతజ్ఞతలు ఇకనుంచి కూడా అలాగే చెల్లించాలని ప్రభుత్వానికి సహాయపడాలని మరి ముఖ్యంగా జ్యోతి పథకంలో భాగంగా దరఖాస్తు తీసుకున్న వారందరూ రేషన్ కార్డు ఫోన్ నెంబర్ ఆధార్ కార్డు తదితర ధృవపత్రాలను దగ్గరగా పెట్టుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో శ్యాంసుందర్, రామకృష్ణ, సర్వోత్తమ్, ముక్తార్, సోమప్ప లు ఉన్నారు.

# జోగులాంబ జాతరను విజయవంతం చేద్దాం

- 14వ తేదీ అల్లంపూర్‌లో అంగరంగ కలుషాలతో మహిళల ఊరేగింపు
- ఆలయాలకు వచ్చే భక్తులకు ప్రత్యేక భోజన వసతి
- జోగులాంబ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బండి శ్రీనివాస్




**అల్లంపూర్ మేజర్‌న్యూస్:** అష్టదశ శక్తిపీఠాలలో ఐదవ శక్తిపీఠమైన శ్రీ జోగులాంబ దేవి తెలంగాణ రాష్ట్రంలోని ఏకైక శక్తిపీఠంగా అల్లంపూర్ పుణ్యక్షేత్రంలో ఈనెల 14వ తేదీ అమ్మవారి నిజరూప దర్శనం సందర్భంగా జోగులాంబ జాతరను ఘనంగా నిర్వహించి విజయవంతం చేద్దామని జోగులాంబ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బండి శ్రీనివాస్ ,ఉపాధ్యక్షులు బందారి వెంకన్న బాబు ,ప్రధాన కార్యదర్శి దిండిగల్ ఆనంద్ శర్మ లు అన్నారు. సోమవారం రోజు అల్లంపూర్ లోని తెలంగాణ హరిత టూరిజం లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం మాదిరే జోగులాంబ అమ్మవారి బ్రహ్మోత్సవాలు అల్లంపూర్ పుణ్యక్షేత్రంలోని వెలసిన జోగులాంబ అమ్మవారి దేవాలయంలో ఈ సంవత్సరం కూడా పెద్ద ఎత్తున జోగులాంబ జాతరను ఘనంగా నిర్వహించుకుందామని తెలిపారు. ముందుగా ఉదయం 8 గంటల నుండి తుంగభద్ర బ్రిడ్జి పక్కన ఉన్న గంట శివాలయం నుండి ఈ జాతర ప్రారంభమవుతుందని అక్కడినుండి ప్రధాన రోడ్డు వెంబడి గాంధీ విగ్రహం దగ్గర వరకు పెద్ద ఎత్తున వివిధ గ్రామాల నుండి అల్లంపూర్ పట్టణ కేంద్రంలోని పలు పురవీధుల నుండి వచ్చిన భక్తులతో కలశాలతో వివిధ వేషధరణ రూపంలో ఉన్న కళాకారులచే గ్రామంలో పెద్ద ఎత్తున ఊరేగింపుగా వెళ్లి భక్తిశ్రద్ధలతో ఉన్న భక్తులచే జోగులాంబ అమ్మవారి ఆలయంలోని ఏర్పాటుచేసిన ప్రత్యేక క్యూ లైన్ లో కలుషాలను అమ్మవారికి నిజరూప దర్శనంలో భక్తులు తాము కోరుకున్న కోరికల ను మనసులో ఉంచుకొని అమ్మవారికి కలుశాలలో ఉన్న పవిత్ర జలాలను అందజేయడం జరుగుతుందన్నారు. 64 స్నానపు ఘట్టాలలో భాగంగా అల్లంపూర్ లో ని జోగులాంబ అమ్మవారు బాల బ్రహ్మేశ్వర స్వామి వారు కూడా ఒక స్నానం ఘట్టమే అని తెలిపారు. 13వ తేదీ సాయంకాలం నుండి 14వ తేదీ సాయంకాలం వరకు అమ్మవారి జాతర బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అమ్మవారి బ్రహ్మోత్సవాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్క భక్తుడు అల్లంపూర్ లోని వివిధ గ్రామాలలోని అమ్మవారి దర్శనానికి వచ్చే ప్రతివారు బ్రహ్మోత్సవాల జాతరకు సహకరించాలని కోరారు. ప్రతి సంవత్సరం జోగులాంబ దేవి అమ్మవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా జోగులాంబ సేవ సమితి అధ్యక్షుడు బండి శ్రీనివాస్ ఉపాధ్యక్షుడు బందారి వెంకన్న బాబులు అమ్మవారికి స్వామివారికి అనేక సేవలు చేస్తున్నారని సేవా సమితి ప్రధాన కార్యదర్శి దిండిగల్ ఆనంద్ శర్మ అన్నారు. బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయం ముందు ఉన్న కన్యబావిని పూడిక తీయించి స్వామివారికి ప్రతిరోజు ఆ నీటితో పూజలు చేసే విధంగా వీరి కృషి ఎంతో పుణ్యాఫలం ఇచ్చిందని తెలిపారు. అలాగే కన్య బావి దగ్గర జోగులాంబ దేవి బాలబ్రహ్మేశ్వర స్వామి విగ్రహాలు ఏర్పాటు చేసి భక్తులు దర్శించుకునే విధంగా ఎంతో కృషి చేశారని తెలిపారు. 14వ తేదీ జోగులాంబ అమ్మవారి నిజరూప దర్శనం సందర్భంగా అల్లంపూర్ పట్టణంలోని ప్రతి గడప గడప నుండి కలశాలతో పెద్ద ఎత్తున ఊరేగింపులో పాల్గొని విజయవంతం చేయాలని భక్తులను ప్రజలను వారు కోరారు. 14వ తేదీ అమ్మవారి జాతరలో పాల్గొనే భక్తులందరికీ జోగులాంబ సేవ సమితి ఆధ్వర్యంలో భోజన వసతి ఏర్పాటు చేయడం జరిగిందని జోగులాంబ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బండి శ్రీనివాసు ఉపాధ్యక్షుడు బందారి వెంకన్న బాబులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు ఏజి జితేందర్ గౌడ్ సుంకన్న నాయుడు, నారాయణ నాయుడు, సత్యమయ్య, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

## వేరుశనగ రైస్ మిల్లు తరలించాలని కలెక్టర్‌కు ఫిర్యాదు



**వనపర్తి టౌన్, మేజర్‌న్యూస్:** జిల్లా కేంద్రంలోని పాన్గల్ రోడ్డు మూల మలుపు దగ్గర ఉన్న ఫరీద్ రైస్ మిల్లు వేరుశనగ సీజన్ కావడం వల్ల రైస్ మిల్లులోంచి విపరీతంగా దుమ్ము ధూళి వస్తుందని, ఈ దుమ్ము ధూళి వల్ల వాయు కాలుష్యం అవుతుందని, ఫరీద్ రైస్ మిల్లు దాదాపు 50 సంవత్సరాల క్రితం ఇక్కడ ఏర్పాటు చేయడం జరిగిందని, అప్పుడు చుట్టుపక్కల ఇల్లు లేకుండా ఉన్నవి అప్పుడు ఆ మిల్లు ఏర్పాటు చేసినప్పుడు ఊరు బయట ఏర్పాటు చేశారని, ఇప్పుడు వనపర్తి పట్టణం జిల్లా హెడ్ క్వార్టర్ కావడం వలన విపరీతంగా పెరిగిపోయిందని, ఇప్పుడున్న ఫరీద్ రైస్ మిల్లు చుట్టూ దాదాపుగా కొన్ని వందల ఇండ్లు ఉన్నాయని సమస్యల సాధన కమిటీ సభ్యులు అన్నారు. ఫరీద్ రైస్ మిల్లు కూడా ప్రధాన చౌరస్తాగా ఏర్పడిందని, ఈ ఫరీద్ రైస్ మిల్లు నుంచి వచ్చే దుమ్ము ధూళి వలన ఆ దుమ్ము ధూళి ఇండ్లలోకి చేరి పసిపిల్లలకు వృద్ధులకు శ్వాసకోశ సంబంధించిన వ్యాధులు వస్తున్నాయని, ద్విచక్ర వాహనదారులకు కళ్లల్లో దుమ్ము ధూళి పడటం వలన ప్రమాదాల బారిన పడిన సంఘటనలు అనేకం ఉన్నాయని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకొని రైస్ మిల్లును జనావాసాలకు దూరంగా తరలించాలని కలెక్టర్‌కు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో నందిమల్ల చంద్రమౌళి, వాటర్ ప్లాంట్ శ్రీనివాస్, నిఖిల్, దాసు, రామ్ నాయక్, నందిమల్ల నిఖిల్ చంద్ర, వంశీ, సంపత్ తదితరులు ఉన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్‌లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఎస్ ఏ సంపత్ కుమార్, చైర్మన్ సరిత తిరుపతయ్య



**అయిజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పట్టణంలోని తిక్క వీరేశ్వర స్వామి ఆట స్థలంలో నిర్వహించిన టీపీఎల్ ఐజ క్రికెట్ టోర్నమెంట్ లో పాల్గొన్న అల్లంపూర్ మాజీ ఎమ్మెల్యే ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ ఎస్ఏ సంపత్ కుమార్ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ సరిత తిరుపతయ్య. వారు మాట్లాడుతూ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్ యొక్క ముఖ్య ఉద్దేశం యువత క్రీడా రంగంలో రాణించాలి క్రీడారంగంలో ఉంటే ఆరోగ్యంగా ఉంటారు అనే ఉద్దేశంతో ఏర్పాటు చేశారు. క్రీడ అనేది కేవలం గ్రామాలకు మాత్రమే అంకితం కాకుండా తాలూకా జిల్లా రాష్ట్ర అంతర్జాతీయ స్థాయిలో క్రీడారంగంలో రాణించాలని అతిథులు అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఎస్ఏ సంపత్ కుమార్ క్రీడాకారులకు సూచించారు గెలుపు ఓటములు సర్వసాధారణంగా భావించి క్రీడాకారులు ఆడాలన్నారు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడాకారులను ప్రోత్సహించేందుకు క్రీడాకారులను ఉన్నత శిఖరాలకు చేర్చేందుకు కృషి చేస్తుందని సమద్ కుమార్ తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు ప్రజలు క్రీడాకారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆది బసవన్న దేవాలయానికి 20 వేల రూపాయల విరాళం



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో వెలసిన ఆది బసవన్న దేవాలయానికి 20 వేల రూ విరాళం అందించిన డి శ్రీనివాసులు మరియు 30 సంచుల సిమెంట్ అందించిన డాక్టర్. పి వేణుగోపాల్ ఈ సందర్భంగా ఆది బసవేశ్వర నిర్వహణ కమిటీ సభ్యులు డి శ్రీనివాసులు మరియు పి వేణుగోపాల్ కి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆది బసవేశ్వర నిర్వహణ కమిటీ అధ్యక్షుడు ఆంజనేయులు, సందు రవి యాదవ్,గంగాధర్ యాదవ్, శ్రీను మరియు శివ స్వాములు పాల్గొన్నారు. శ్రీ శ్రీ శ్రీ ఆదిభసవేశ్వరాయ స్వామి కమిటీ పాల్గొన్నారు.

## ఆలయాలను దర్శించుకున్న సినీ దర్శకుడు అనిల్ రావిపూడి



**అల్లంపూర్ మేజర్ న్యూస్:** అష్టాదశ శక్తి పీఠాలలో ఐదవ శక్తిపీఠమైన శ్రీ జోగులాంబ దేవి బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలను సోమవారం రోజు ప్రముఖ సినీ దర్శకుడు అనిల్ రావిపూడి కుటుంబ సమేతంగా ఆలయాలలో ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు వీరికి ఆలయ ఈవో పురేందర్ కుమార్ చైర్మన్ చిన్న కృష్ణయ్య ఆలయ ప్రధాన అర్చకుడు ఆనంద్ శర్మలు వారికి పూర్ణకుంభంతో స్వాగతంపలికారు. అనంతరం స్వామివారి ఆలయంలో అభిషేకం అమ్మవారి ఆలయంలో కుంకుమార్చన పూజలు చేశారు. ఆలయాల విశిష్టతల గురించి ఆలయ అర్చకులు వారికి వివరించారు అలాగే జోగులాంబ అమ్మవారి వార్షిక బ్రహ్మోత్సవాలు జరుగుతున్నందున ఈ ప్రత్యేక రోజులలో అమ్మవారిని స్వామి వారిని దర్శించుకోవడం ఎంతో పుణ్యాపాలం అని సినీ దర్శకుడు కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు.

## ఘనంగా భక్త మార్కండేయ జయంతి



**జడ్చర్ల మేజర్ న్యూస్:** పద్మశాలి సంఘం కావే రమ్మ పేట (జడ్చర్ల) ఆధ్వ ర్యంలో శ్రీశ్రీశ్రీ మద్దులమ్మ దేవి ఆలయ ప్రాంగ ణంలో శ్రీశ్రీశ్రీ భక్త మార్కండేయ మహర్షి జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. చిత్ర పటానికి పూలమాల వేసి పూజలు చేశారు. కావేరమ్మపేట (జడ్చర్ల) పద్మశాలి సంఘం అధ్యక్షులు పున్న కాశీ విశ్వనాథ్, రుమాండ్ల పర్వతాలు, ఒగ్గ శ్రీధర్, నక్క చంద్రశేఖర్, చిక్క అశోక్ కుమార్, ఎల్లహరిప్రసాద్, గూస్కే మల్లేష్, రుమాండ్ల సురేష్, చిక్క శ్రీనివాసు లు, చిక్క రంగనాయకులు, గుత్తి అనంతయ్య, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి అండగా ద్యాప నిఖిల్ రెడ్డి



**ఊర్కొండ, మేజర్‌న్యూస్:** మండలకేంద్రానికి చెంది న గడ్డం కృష్ణయ్య అనారోగ్యంతో మరణిం చారు. గ్రామ కాంగ్రెస్ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్,జననేత,పేదల పెన్నిధి, ఊర్కొండ మండల టైగర్ ద్యాప నిఖిల్ రెడ్డి %ణచీ=% యువసేన పేరిట 5000/ తక్షణ ఆర్థిక సహాయం అందజేశారు. అదే విధంగా గ్రామ కాంగ్రెస్ నాయకులు కొమ్మగోని సంగప్ప గౌడ్ 500/కంటం శ్రీశైలం 500/మృతుడి కుటుంబ సబ్యులకు అందజేశారు. ఈ నగదును గ్రామ కాంగ్రెస్ నాయకులు, %ణచీ=% యువసేన సభ్యులు మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. కాంగ్రెస్ నాయకులు బోయ రవి, శ్రీను, దారరాజు, సురేష్, వెంకటయ్య, ఆది నారాయణ, వెంకటేష్, బంగారు, పరుశరాములు, ప్రసన్న కుమార్, నరేష్, చిరు, సురేందర్, రాజు, జంగయ్య యువసేన సభ్యులు పాల్గొన్నారు.

## 16న గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయండి



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** పట్టణంలోని ప్రభుత్వ అతిథి గృహంలో సోమవారం ఈ నెల 16న జరిగే దేశవ్యాప్త కార్మిక సమ్మె గోడ పత్రికలను ఏఐటీయూసి జిల్లా కార్యదర్శి మారేడు శివశంకర్ విడుదల చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 10 సంవత్సరాలు పూర్తయిన రైతులు, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు నేటికీ పరిష్కరించలేదన్నారు. ప్రపంచంలోని 125 దేశాల్లో ఆకలితో అలమటిస్తూ భారత్ 111వ స్థానంలో ఉందని అన్నారు. ఫిబ్రవరి 16న జరిగే భారత్ బంద్ లో పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం లో ఏఐటీయూసీ నాయకులు పులిజాల పరశు రాములు, గడ్డం శ్రీనివాసులు, బీస జగన్, నేరటి రాజు, పోలె పురుషోత్తం, బాస ప్రవీణ్, తదితరులు ఉన్నారు.

# భారత్ బంద్ విజయవంతం చేయండి



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** ఈనెల 16న జరిగే జరిగే దేశవ్యాప్తసార్వత్రిక సమ్మె భారత్ బంద్ లో రైతులందరూ కలిసికట్టుగా సమ్మెలో పాల్గొనాలని అఖిల భారత కిసాన్ సభ, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బాల్ రెడ్డి కోరుతూ సోమవారం కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ యార్డులో రైతులతో కలిసి సమ్మె కరపత్రం విడుదల చేశారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా కార్మిక రైతు కూలీల వ్యతిరేక విధానాలకు నిరసనగా జెయింట్ ప్లాట్ఫారం ఆఫ్ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో అన్ని కేంద్ర కార్మిక సంఘాలన్నీ అన్ని రంగాల ఉద్యోగ సంఘాలు అఖిలభారత ఫెడరేషన్లు వారితో పాటు సంయుక్త కిసాన్ మోర్చా అఖిలభారత స్థాయిలో కార్మికుల సమ్మెతో గ్రామీణ భారత్ బంద్ పాటించాలని నిర్ణయించాయి. కేంద్రంలో ఈ పది సంవత్సరాల బిజెపి ప్రభుత్వం బడా కార్పొరేట్ పెట్టుబడిదారులకు ప్రజల సొమ్ము దోచి పెట్టిందే తప్ప సామాన్య ప్రజలకు కార్మికులకు కష్టజీవులకు వ్యవసాయ కూలీలకు రైతులకు చేసిందేమీ లేదన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి అమలు చేయలేదని సంవత్సరానికి రెండు కోట్లు ఉద్యోగాలు ఇస్తామని యువతను మోసం చేసిందని, పోరాడి సాధించుకున్న లేబర్ చట్టాలను నాలుగు గోడలుగా విభజించి కార్మికుల నడ్డి విరిచే ప్రయత్నం చేసిందని మండిపడ్డారు, రైతు చట్టాలను మార్చి రైతులకు అన్యాయం చేయాలని చూశారని, దేశవ్యాప్తంగా రైతులు చేసిన ఆందోళన వల్ల కొంత వెనకకు తగ్గారని, బిజెపి మళ్లి గెలిస్తే ఖచ్చితంగా మారుస్తుందని అన్నారు. స్కీం వర్కర్లకు, అంగన్వాడి, ఆశ, మధ్యాహ్నం భోజనా లాంటి అనేక పథకాలకు కేంద్రం బడ్జెట్ తగ్గించి దని తగ్గించిందన్నారు. 16న జరిగే దేశవ్యాప్త సమ్మెలో కార్మికులు, రైతులు వ్యవసాయ కూలీలు, సామాన్య ప్రజలు, పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు బి.ఆంజనేయులు, యుటిఎఫ్ మాజీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఎపి మల్లయ్య, రైతు సంఘం మండల అధ్యక్షులు కృష్ణారెడ్డి, రైతులు శ్రీనివాసులు, భాస్కర్ తదితరులు ఉన్నారు.

# మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పైన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

### - ఉప్పునుంతల బిఆర్ఎస్ పార్టీ నాయకులు



**ఉప్పునుంతల, మేజర్‌న్యూస్:** అచ్చంపేట మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అరుణ పైన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని టిఆర్ఎస్ నాయకులు అన్నారు ప్రభుత్వమే కనుక సకాలంలో స్పందించి రైతులు తీసుకువచ్చిన ధాన్యానికి గిట్టుబాటు ధర ప్రకటించి ఉండి ఉంటే ఈ ఘటన జరిగేది కాదని ఇది ప్రభుత్వంపై వ్యతిరేకతతోనే దాడి జరిగిందని, ప్రజాపాలన పేరు చెప్పి ప్రజలను నమ్మించి మోసం చేస్తున్నారన్నారు. ప్రభుత్వం చేయాల్సిన విధి వెంటనే ఈ ఘటనకు సంబంధించి కారకులైన వారిని వెలికి తీసి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతుల పండించిన పంటకు ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించలేదని కోపంతో రైతులు ఆగ్రహానికి గురి కావడం జరిగిందని ప్రభుత్వం వెంటనే స్పందించి రైతన్నలకు గిట్టుబాటు ధర కల్పించాలన్నారు. ఈ దాడి జరిగిన సమయంలో స్థానిక శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అచ్చంపేట నియోజకవర్గంలో పలు కార్యక్రమాల్లో పాల్గొని, దాడి జరిగిన ప్రాంతానికి వెళ్లకపోవడం శోచనీయమన్నారు. ఘటనకు సంబంధించిన దానిపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని, మార్కెట్ చైర్ పర్సన్ కు జరిగిన అవమాన విషయంలో ప్రభుత్వం క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట పాలసీతలీకరణ కేంద్రం చైర్మన్ కట్ట గోపాల్ రెడ్డి, గ్రామ అధ్యక్షుడు మేడమోని శ్రీనువాసులు, యూత్ అధ్యక్షుడు పాత్కుల కురుమయ్య, ఎల్లయ్య యాదవ్, చిన్న జంగయ్య, సిహెచ్ సుధాకర్, సిహెచ్ మల్లయ్య, బాలస్వామి, బొల్లె మల్లయ్య, తాంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన తెలంగాణ గజిటెడ్ అధికారుల సంఘం సభ్యత్వ నమోదు



**నాగర్‌కర్నూల్, మేజర్ న్యూస్ :** 2024 సంవత్సరానికి సంబంధించి తెలంగాణ గజిటెడ్ అధికారుల సంఘం (టీజీవో )నాగర్ కర్నూల్ జిల్లా విభాగం ప్రాథమిక సభ్యత్వ నమోదు కార్యక్రమం రాష్ట్ర సెంట్రల్ కమిటీ ఆదేశాల మేరకు సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డి. చంద్రశేఖర్ తో ప్రారంభమైనది. ఈ సందర్భంగా జిల్లాలోని పలు శాఖలలో పనిచేస్తున్న గెజిటెడ్ అధికారులను టీజీవో సంఘములో చేర్చుకొనుటకు బాధ్యులను నియమించి కార్యక్రమం చురుకుగా ప్రారంభమైనది. టీజీవో రాష్ట్ర ఫౌండర్ సెక్రెటరీ ఏలూరి శ్రీనివాసరావు పిలుపుమేరకు జిల్లాలోని ప్రతి డిపార్ట్మెంట్లో పనిచేస్తున్న గెజిటెడ్ అధికారులు తమ హక్కుల సాధనకై, రాబోయే కాలంలో సాధించవలసిన న్యాయపరమైన డిమాండ్ల కొరకు టిజీఓ సంఘాన్ని బలోపేతం చేస్తున్నామని ప్రస్తుత జిల్లా అధ్యక్షులు పి. రాజశేఖర్ రావు, ప్రధాన కార్యదర్శి బగవేణి నరసింహులు ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ జిల్లా బాధ్యులు ఎం.మధుసూదన్ రెడ్డి, ఎస్.టి.ఓ రాజు గౌడ్, డిప్యూటీ ఎమ్మార్వోలు ఎండి ఖజా, రామ్మోహన్, సంజీవ, కే.రవీందర్ రెడ్డి, మహమ్మద్ యూనిస్, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలలో గెలుపు ఓటమి సహజం

### - క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభంలో పాల్గొన్న జెడ్పి చైర్ పర్సన్ సరిత, ఏఐసిసి కార్యదర్శి సంపత్ కుమార్





**గద్వాల మేజర్ న్యూస్:** గద్వాల పట్టణంలోని ఇండోర్ స్టేడియంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన రాజీవ్‌గాంధీ స్మారక ఇన్విటేషన్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా పరిషత్ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత తిరుపతయ్య మరియు అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఏఐసిసి కార్యదర్శి సంపత్ కుమార్ చేతులమీదుగా శాంతికపోతాలు ఎగురవేసి హాజరై ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ క్రీడా అనేది గ్రామాలకు అంకితం కాకుండా తాలూకా, జిల్లా, రాష్ట్ర, అంతర్జాతీయ స్థాయిలో క్రీడ రంగంలో రాణించాలని అతిధులు జెడ్పి చైర్ పర్సన్ సరిత, అలంపూర్ మాజీ సంపత్ కుమార్ క్రీడాకారులకు సూచించారు. గెలుపు ఓటమి సర్వసాధారణంగా భావించి క్రీడాకారులు ఆడాలన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడాకారులకు ప్రోత్సాహం అందించి క్రీడాకారులను ఉన్నత శిఖరాలకు చేరేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పి చైర్ పర్సన్ బండారి భాస్కర్, బండ్ల చంద్రశేఖర్ రెడ్డి, టిపిసిసి రాష్ట్ర నాయకులు గంజిపేట్ శంకర్,ఓబిసి జిల్లా అధ్యక్షుడు నల్లారెడ్డి, మధుసూదన్ బాబు, ఎం.ఎ.ఇసాక్, బండ్ల రాజశేఖరరెడ్డి, లత్తిపురం వెంకట్రామిరెడ్డి,తుమ్మల నరసింహ, కౌన్సిలర్ కబీర్ దాస్ అనిత డిటిడిసి నరసింహ, ఎల్లప్ప, భాస్కర్ యాదవ్, యూసుఫ్, నాగేంద్ర యాదవ్, జోగ్గుల రవి, దినేష్, జహంగీర్, గౌస్, వెంకటస్వామి గౌడ్,టీ ఎన్ ర్ జగదీష్, మాల శ్రీనివాస్, అల్వాల రాజశేఖరరెడ్డి, గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, రేపల్లి కృష్ణ, కరాటే సత్యం, కౌసర్ బేగ్, కొత్త గణేష్, బిజ్వారం శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, జమల్, ఇలియాస్, రవి నాయుడు, మోహన్ యాదవ్, తదితరులు ఉన్నారు.

సూర్య
www.suryaa.com



## ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలి : తెలుగుదేశం పార్టీ నాగర్ కర్నూల్ పార్లమెంట్ అధికార ప్రతినిధి రమేష్ కొప్పుల



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అని చాటి చెప్పిన స్వర్గీయ మాజీ ముఖ్య మంత్రి సినీనటుడు నందమూరి తారక రామారావుకి భారతరత్న అవార్డు కేంద్ర ప్రభుత్వం ఇవ్వకపోవడం చాలా దురదృష్టకరమని తెలుగు ప్రజల ఆరాధ్య దైవం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేసి పాలనలో నూతన వరవడిని సృష్టించిన వ్యక్తి నందమూరి తారక రామారావుకి కేంద్ర ప్రభుత్వం భారతరత్న అవార్డు ను ఇవ్వాలని మహానుభావులకు భారతరత్న అవార్డును ఇస్తున్న వేళ ఎస్సీ,ఎస్టీ,బీసీ వర్గాలకు రాజ్యాధికారాన్ని పంచి దేశంలో మొదటిసారి మహిళలకు ఆస్తిలో సమానత్వం కల్పించి తెలుగువారి ఆత్మ గౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహానుభావులు స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు అని పేర్కొన్నారు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన భారత రత్న అవార్డులలో రాజకీయ నేపథ్యంలో ఎన్టీఆర్ ను ఎందుకు విస్మరించినట్లు అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ఎన్టీఆర్‌కు భారతరత్న అవార్డు ఇవ్వకపోవడం ప్రపంచంలో ఉన్న తెలుగు వారందరికీ ఆశ్చర్యానికి గురిచేస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బాలకృష్ణ ఉపాధ్యక్షులు శ్రీరామ్ మండల అధ్యక్షులు రాము శివకుమార్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలాజీ సింగ్ జన్మదిన వేడుకలు



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మార్చాల గ్రామంలో జడ్పీ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీ సింగ్ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కేక్ కట్ చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ బాలాజీ సింగ్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి విజయం కొరకు అహర్నిశలు పనిచేయడం జరిగిందని రాబోయే తరాలకు ఆదర్శంగా తీసుకొని ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త పనిచేయవలసిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసీసీ మైనారిటీ సెల్ వైస్ చైర్మన్ నిజామోద్దీన్, గ్రామ పార్టీ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు భారతి సుధాకర్ రెడ్డి, భాస్కర్, గౌసుద్దిన్, తాండ్ర వెంకటయ్య, శేశిరెడ్డి, మేకల పాండు, పోలే రవి, యువజన కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి జంగయ్య గౌడ్, అవ తిరుపతయ్య, శ్రీనివాసులు, పాండు, పరమేశ్వర్, శ్రీశైలం, శ్రీకాంత్ గౌడ్, సుధాకర్ రెడ్డి, ఆనంద్ గౌడ్, ఫక్రుద్దిన్ అలి అహ్మద్, బీరయ్య, పర్వతాలు, పరమేశ్ గౌడ్, రామచంద్రయ్య, సత్తయ్య, రాములు, కొండల్, పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

## నాగర్‌కర్నూల్ ఎంపీ టికెట్ మల్లు రవికే కేటాయించాలి - కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మాదిరెడ్డి భగవంతు రెడ్డి



**నాగర్‌కర్నూల్, మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలో ప్రజల అభివృద్ధే ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే బడుగు బలహీన వర్గాల వారికి సముచిత న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మాదిరెడ్డి భగవంతు రెడ్డి అన్నారు సోమవారం జిల్లా కేంద్రంలోని ఆయన నివాస గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ నియోజకవర్గానికి ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి, మరియు ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గం అభివృద్ధి దశలో ముందుండి ముందుకు నడిపిస్తారని అన్నారు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుపరుస్తూ అన్ని వర్గాల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని అన్నారు అదేవిధంగా నాగర్ కర్నూల్ ఎంపీ టికెట్ ను ప్రభుత్వం కోసం అలుపెరగని పోరాటం చేస్తున్న మల్లు రవికే ఇవ్వాలని ఆయన అన్నారు.

## అసెంబ్లీలో మారు మోగిన గవినోళ్ల శ్రీనివాస్ పేరు



**నారాయణపేట మేజర్‌న్యూస్:** సోమవారం తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో కృష్ణా జలాల పరి రక్షణ, కృష్ణా జలాల అక్రమ తరలించడాన్ని వ్యతిరేకించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పైన నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ లో కేసు వేసి అట్టి అక్రమ నీటి తరలింపును కోర్ట్ స్టే ద్వారా ఆపడ ము జరిగింది అనే విషయన్ని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పవర్ పాయింట్ ప్రసెంటేషన్ ద్వారా గవినోళ్ల శ్రీనివాస్ చేసిన పోరాటాన్ని వివరించారు యిట్టి విషయం పైన తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కృష్ణ జలాలను పోతిరెడ్డి పాడు ద్వారా అక్రమ తరలింపు ని ఆపినాడు అని తెలంగాణ అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి చెప్పినారు, ఈ విధంగా దక్షిణ తెలంగాణ రైతుల ప్రయోజనాలు కాపాడిన గవినో ళ్ల శ్రీనివాస్ ని సీఎం రేవంత్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి తో పాటు నారాయణ పేట్ నియోజకవర్గం రైతులు, నాయకులు శంకర్ గౌడ్, సుభాష్, రాంరెడ్డి, భాస్కర్ రెడ్డి, నాగయ్య స్వామి, అశోక్ తదితరులు అభినదించారు.

## సార్వత్రిక కార్మిక సమ్మెను విజయవంతం చేయండి : సిఐటియు జిల్లా నాయకులు శివరాములు



**వంగూరు మేజర్ న్యూస్ :** ఈనెల 16న జరిగే దేశవ్యాప్త కార్మిక సమ్మె గ్రామీణ భారత్ బంద్ ను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా నాయకులు బండపల్లి శివరాములు కోరారు. ఆయనసోమవారం మండల కేంద్రంలో సిఐటియు అనుబంధ సంఘాల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలు గడుస్తున్న కార్మికులు కర్షకులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించ లేకపోయిందని ఆరోపించారు. బిజెపి ప్రభుత్వం కార్మిక కర్షక ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తుందని విమర్శించారు. దేశంలోని ప్రభుత్వ ఆస్తులను కార్పొరేట్ బహుళ జాతి కంపెనీలకు దారా దత్తం చేస్తుందని ఆవేదన వ్యక్తపరిచారు. రైతులకు గిట్టుబాటు ధర భీమా సౌకర్యాలను కనుమరుగు చేసిందన్నారు. వివిధ రంగాలలో పనిచేస్తున్న చిరు ఉద్యోగులకు కనీస వేతనం ఉద్యోగ భద్రత కల్పించకుండా సమాన పనికి సమాన వేతనం అమలు పరచడం లేదన్నారు. 16న జరిగే సార్వత్రిక సమ్మె లో అన్ని రంగాలకు చెందిన కార్మికులు కర్షకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం సమ్మె గోడ పత్రికలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో అనుబంధ సంఘాల నాయకులు అంజయ్య బి రామస్వామి శిరీష లక్ష్మమ్మ వెంకటమ్మ రాఘవేందర్ బాల నారాయణ వెంకటయ్య విష్ణు తదితరులు పాల్గొన్నారు. దీంతోపాటు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో సమ్మె గోడ పత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్ మాట్లాడుతూ 16న జరిగే దేశవ్యాప్త కార్మిక సమ్మెను కార్మికులు కర్షకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గడ్డం శ్రీనివాసులు గణేష్ కృష్ణయ్య లక్ష్మయ్య కమలాకర్ రాజయ్య అశోక్ రాములు తదితరులు పాల్గొన్నారు.

## దివిటీ పల్లి డబల్ బెడ్ రూమ్ కాలనీ సమస్యలు పరిష్కరించాలి : కలెక్టర్‌కు సిపిఐఎం వినతి

**పాలమూరు మేజర్‌న్యూస్:** డివిటిపల్లిలోని డబుల్‌బెడ్ రూమ్ ప్రాంతంలోని ప్రజల సమస్యలను పరిష్కరించాలని సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్. కురుమూర్తి సోమవారం కలెక్టర్ రవి నాయక్‌కు వినతిపత్రం అంద చేశారు. ఆయన మాట్లాడుతూ దివిటీపల్లి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో ని ఐ 25 కాలనీ 664 నెంబర్ వరుస లో నెల రోజుల నుంచి మంచినీళ్లు రాక కాలనీ ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారని తెలిపారు. కాలనీ లోని మంచినీటి సమస్యపై పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకువెళ్లిన పరిష్కారం చేయలేదని చెప్పారు.కొన్ని కాలనీలో మాత్రమే నీళ్లు వస్తున్నా,ఎత్తుగా ఉన్న ప్రాంతంలో నీళ్లు మంచినీళ్లు రావడంలేదని వివరించారు. ఎండాకాలం దృష్టిలో ఉంచుకొని తక్షణమే మంచినీటి సమస్యను పరిష్కరించాలని ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని కోరారు. దివిటి పల్లి రైల్వే స్టేషన్ నుండి డబుల్ బెడ్ రూమ్ లోకి వెళ్లే దారి పూర్తిగా గుంతలు పడిందని, ఫలితంగా దివిటిపల్లి డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, తక్షణమే రోడ్డు పునరుద్ధరణ చేయాలని, రైల్వే వంతెన కింద లైట్లు అమర్చాలని కోరారు.

## బీసీ రిజర్వేషను జనాభా ప్రతిపాదికన 50 శాతం పెంచాలి

### - బీసీ ఐక్యవేదిక ప్రధాన కార్యదర్శి కొండమోని సత్యం ముదిరాజ్



**లింగాల, మేజర్ న్యూస్:** జనాభా ప్రతిపాదికన బీసీ రిజర్వేషన్ను రాష్ట్రంలో 27% నుండి 50 శాతానికి పెంచాలని, బీసీ జన గణనను చేపట్టాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు బిసి ఐక్యవేదిక లింగాల ప్రధాన కార్యదర్శి కొండమోని సత్యం ముదిరాజ్ డిమాండ్ చేశారు. సోమవారం ఆయన మాట్లాడుతూ బీసీలంతా ఏకమైనప్పుడే దీర్ఘకాలిక సమస్యలన్నీ పరిష్కారానికి నోచుకుంటాయని అన్నారు. బీసీల రిజర్వేషన్ల పెంపు ఆవశ్యకతనువివరించారు. రాష్ట్రంలో బీసీ జనాభా 50 శాతానికి మించి ఉన్నప్పటికీ విద్యా అన్ని రంగాలలో బీసీ వాటా 27% ఉండడం అన్యాయమని తక్కువగా రిజర్వేషన్ ఉండటం వల్ల బీసీలు అన్యాయానికి గురవుతున్నారని అన్నారు. పెరిగిన జనాభా ప్రకారం బీసీ రిజర్వేషన్ 50% పెంచాలని డిమాండ్ చేశారు. బీసీలు వెనక పడడానికి చదువుకోకపోవడమే కారణమని కాబట్టి పిల్లలను చదివించాలని కోరారు. బీసీల్లో ఉన్న విద్యావంతులు, ఉద్యోగస్తులతో సమావేశం ఏర్పాటు చేసి విద్యార్థులకు, యువకులకు చదువు యొక్క ఆవశ్యకత పై అవగాహన కల్పించడానికి లింగాలలో సెమినార్ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. విద్య పరంగా బీసీ విద్యార్థులు, యువకుల భవిష్యత్తు ఉజ్వలంగా ఉండడానికి ఎప్పటికప్పుడు అంతర్జాలం ద్వారా సూచనలు సలహాలు ఇవ్వడానికి నిపుణులు, మేధావులు సంసిద్ధత వ్యక్తం చేశారని, తొందర్లోనే అందరికి అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టినట్టు తెలిపారు. బీసీలను అందర్నీ ఏకతాటికి తీసుకువచ్చి సమన్వయం చేస్తూ బీసీల ఐక్యత కోసం బీసీ లోఉన్న వివిధ కులాలతో సమావేశాలు నిర్వహిస్తున్నమని, ఈ ప్రక్రియ తొందర్లోనే పూర్తిచేస్తమని అన్నారు.

## వైభవంగా పాలెం వెంకన్న దేవాలయంలో ద్వజారోహణం, గరుడ పూజలు



**బిజినపల్లి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పాలెం శ్రీఅలర్మెల్ మంగ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలోబ్రహ్మోత్సవాల సందర్భంగా రెండవరోజు ఉదయం దేవాలయంలో ధ్వజారోహణం,విశ్వక్సేన ఆరాధన,పుణ్యా వచనం,శ్రీ స్వామివారి పల్లకి సేవ వైభవంగా నిర్వహించినట్లు ఆలయ ప్రధానఅర్చకులు కోరవి రామానుజాచార్యులు తెలిపారు.ఆయన మాట్లాడుతూ గరుడస్వామి వారిని పూజించిన ఆరాధించిన గ్రహదోష పరిహారం చెంది సంతానం ప్రాప్తిస్తుందని అన్నారు.సంతానం కానీ దంపతులకు గరుడ ప్రసాదం వితరణ చేశారు. మధ్యాహ్నం శ్రీవారి పల్లకి సేవ కార్యక్రమం దేవాలయ ప్రాంగణం నుండి ప్రధాన పురవీధులగుండా రచ్చ కట్టవరకు నిర్వహించారు. ఈసేవా కార్యక్రమంలో ఆలయ చైర్మన్ జున్నాశేఖర్ రెడ్డి,ఆలయ ఈ.ఓ.సిహెచ్ రంగారావు, సురేందర్,భక్తులు సేవ పరులు కార్యక్రమంలోపాల్గొన్నారు. గరుడ ప్రసాదం స్వీకరించిన దంపతులను వేద పండితులు విజయ రాఘవచార్యులు, జయంత్,శుక్లా, శ్రీనివాసచార్యులు ప్రత్యేకంగా వేద ఆశీర్వచనాలు అందజేశారు.మంగళవారం నాడు దేవాలయంలో లక్షాపుష్పార్చన ఉదయం 10గంటలకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.బిజినపల్లి మండల స్థాయి విద్యార్థులకు శ్రీ వెంకటేశ్వర స్వామి సుప్రభాత పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.పుష్పార్చన కార్యక్రమంలో మహిళాభక్తులు అధిక సంఖ్యలోపాల్గొనాలని కోరారు.ఆలయ చైర్మన్ భక్తులకు అన్నప్రసాద పంపిణీ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేశారు.అధిక సంఖ్యలో భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాణాధికారి రంగారావు, కమిటీ సభ్యులు సురేందర్, బాలస్వామి,గోపాలస్వామి, గంధం వెంకటేష్ ఆలయ సిబ్బంది బాబయ్య, ఆలయ సేవకులు జగదీష్,శేఖర్,లోకేష్, బాలు,ఈప్రాంత భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి - అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్



**వనపర్తి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం ఐ.డిఒసి ప్రజావాణి హాల్లో ఆర్డీవో పద్మావతి, జడ్పి సి.ఈ.ఒ రామమహేశ్వర రెడ్డితో కలిసి ప్రజావాణి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా శాఖలకు సంబంధించిన ఫిర్యాదులను పెండింగ్‌లో పెట్టకుండా వెనువెంటనే పరిష్కరించి ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. ప్రజావాణికి మొత్తం 60 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. రెడ్ క్రాస్ సొసైటీ కార్యదర్శి ఖాజా ఖతుబుద్దిన్ చేసిన సేవలు చిరస్మరణీయమని అదనపు కలెక్టర్ కొనియాడారు. ఫిబ్రవరి 6 న మరణించిన ఖుతుబుద్దిన్ 2002 లో తహశీల్దార్‌గా ఉద్యోగ విరమణ చేసి అప్పటి నుండి ఉమ్మడి జిల్లాలో రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా తన సేవలు కొనసాగించారన్నారు. వనపర్తి జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ కార్యదర్శిగా తన సేవలు సుదీర్ఘ కాలం అందించారన్నారు. సోమవారం ఉదయం ప్రజావాణి ప్రారంభం కాకముందు ఉద్యోగులు అందరూ కుతుబుద్దిన్ ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. ప్రజావాణి అనంతర కుతూబుద్దిన్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. జిల్లా అధికారులు, రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

## శ్రీ లక్ష్మీ గోశాలకు విరాళం



**కౌకుంట్ల మేజర్‌న్యూస్:** కౌకుంట్ల మండల కేంద్రంలో గత మూడు సంవత్సరాలుగా నడుపుతున్న శ్రీలక్ష్మీ గోశాలకు వనపర్తి జిల్లా కొత్తకోట పట్టణంలో నివాసముంటున్న గో ప్రేమికుడు బండారు బాలకృష్ణ తన వంతు సహాయంగా పదివేల రూపాయలను శ్రీ లక్ష్మీ గోశాల కు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా బండారు బాలకృష్ణకు ఆ గోమాత ఆశీస్సులు వారికి వారి కుటుంబం పై ఎల్లప్పుడూ ఉండాలని, గోశాల సభ్యులు మనస్ఫూర్తిగా కోరుకున్నారు. అదేవిధంగా బండారు బాలకృష్ణకు కౌకుంట్ల మండల శ్రీ లక్ష్మి గోశాల సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఆలయ కాంపౌండ్ కొరకు 50 వేల రూపాయలు విరాళం : సంకపురం రాముడు



**అయిజ రూరల్ న్యూస్ :** జోగులాంబ గద్వాల్ జిల్లా ఐజ మండలం బింగిదొడ్డి గ్రామంలో శ్రీశ్రీశ్రీ కాశి విశ్వనాథ స్వామి శివాలయ దేవస్థానం కాంపౌండ్ వాల్ నిర్మాణం కొరకు అయిజ మండల సింగిల్ విండో మాజీ అధ్యక్షులు సంకపురం రాముడు 50 వేల రూపాయల చందా సహాయార్థం ఇచ్చారు. ఇట్టి మంచి మనసుతో 50 వేలు సహాయం చేసిన రాముడికు భక్తులు, ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం సంకపురం రాముడు మాట్లాడుతూ మనం చనిపోయినప్పుడు ఏమి తీసుకుపోలేం అని కేవలం మంచిపేరును మాత్రమే తీసుకెళతం అని మనం ఈ భూమిపై ఉన్నని రోజులు మనకు ఉన్నంతలో ఇతరులకు సహాయం చెయ్యాలి అని తెలిపారు. ఎంపిటిసి చిన్న రాముడు,గొల్ల కిష్టన,నాగేష్, శివాలయం దేవస్థానం శివ స్వాములు, భక్తులు ఉన్నారు.

## ఎమ్మెల్యే ఆర్థిక సహాయం

**గోపాలపేట మేజర్‌న్యూస్:** గోపాలపేట మండలం బుద్ధారం గ్రామానికి చెందిన కావాలి అలెమ్మ అనారోగ్యంతో మృతి చెందిన తో ఆ కుటుంబానికి ఎమ్మెల్యే తుడి మెగా రెడ్డి ఐదువేల రూపాయలు పంపించగా ఆ కుటుంబానికి కాంగ్రెస్ నాయకులు అందజేశారు ఈ విషయాన్ని మండల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి సత్య శిలా రెడ్డి ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో ఆయన స్పందించి 5000 రూపాయలు పంపించగా అందజేశారు చంద్రయ్య పెంటారావు ఎల్లా గౌడ్ నరేందర్ గౌడ్ రవి మధు బాలరాజు తిరుపతయ్య బాలయ్య తదితరులున్నారు

## కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేసిన కాంగ్రెస్ నాయకులు



**అయిజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పట్టణ పరిధిలో కాంగ్రెస్ ప్రభుత్వం పై కేసీఆర్ చేసిన ఆరోపణలకు గాను నిరసనగా సోమవారం రోజు కాంగ్రెస్ నాయకులు ఐజ పట్టణ పరిధిలో కిసాన్ సెల్ ఆధ్వర్యంలో కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు, ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గడచిన పదేళ్లలో టిఆర్ఎస్ ప్రభుత్వం దోచుకోవడం దాచుకోవడం తప్ప ప్రజల అభివృద్ధి ఏమాత్రం పట్టించుకోలేదని ఆరోపించారు. నియంత పోకడలతో కుటుంబ పాలన చేసి రాష్ట్ర అభివృద్ధిని భ్రష్టు పట్టించారు. కాంగ్రెస్ సమయంలో ఏర్పడిన ప్రాజెక్టులు తప్ప రైతులకు ఉపయోగపడే ఏ చిన్న ప్రాజెక్టు పదేళ్లలో టిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తి చేయలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పిసిసి అధికార ప్రతినిధి మాస్టర్ శిక్షావల్లి ఆచారి, మాజీ ఆర్డిఎస్ చైర్మన్ సీతారామిరెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ఎనుముల నాగరాజు, కౌన్సిలర్ గిత్తల దేవరాజు, మండల పట్టణ పార్టీ అధ్యక్షులు, జిల్లా పార్టీ అధ్యక్షులు, జిల్లా కార్యవర్గ సభ్యులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ నివారణపై అవగాహన

**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** మొజర్ల ఉద్యానవన కళాశాల విద్యార్థులు జాతీయ సేవ పథకంలో భాగంగా కనిమెట్ట గ్రామంలో ప్లాస్టిక్ వినియోగం వలన కలిగే దుష్ప్రయోజనాలను గురించి అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ప్లాస్టిక్ వలన కలిగే నష్టాలను గురించి వివరిస్తూ రైతు వేదిక పరిసరాలలో ప్లాస్టిక్‌కు సంబంధించిన ప్లాస్టిక్ వ్యర్థాలను తీసివేయడం, తదనతరం హైస్కూల్ ప్రాగంణంలోని చెత్త, ప్లాస్టిక్ కవర్లను, బాటిళ్లను తీసివేశారు. కనిమెట్ట గ్రామ రైతు వేదిక వద్ద నిర్వహించిన శ్రమదాన కార్యక్రమంలో పాల్గొని పరిసరాలను పరిశుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రొఫెసర్ ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్ బేబిరాణి, కనిమెట్ట గ్రామ మాజీ సర్పంచ్ గంధం రాణి పరమేష్, విద్యార్థులు, రైతులు పాల్గొన్నారు.

## గ్రామ సమస్యల పరిష్కారానికి కృషి



**పానగల్ (మేజర్ న్యూస్):** గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేం దుకు కృషి చేస్తానని గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి మండల విద్యాధికారి లక్ష్మణ్ నాయక్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని బుసిరెడ్డిపల్లి గ్రామంలో ఆయన పర్యటించారు. గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నర్సరీని పరిశీలించారు, వచ్చే తెలంగాణకు హరితహారం కార్యక్రమం నాటికి నర్సరీలో అన్ని రకాల మొక్కలు సిద్ధంగా ఉంచాలని, ఉదయం సాయంత్రం వేళల్లో మొక్కలకు నీరు పట్టించాలని స్థానిక పంచాయతీ కార్యదర్శికి ఆదేశించారు, అంతకుముందు గ్రామపంచాయతీ లోని రోడ్లు వ్యాపార సముదాయాలను పరిశీలించి గ్రామస్తులతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు, వచ్చే వేసవి కాలంలో తాగునీటి సమస్య రాకుండా అన్ని చర్యలు చేపడతామని ప్రజలకు ఆయన హామీ ఇచ్చారు, ప్రజలు గ్రామపంచాయతీకి ఇంటి టాక్స్ చెల్లించి అభివృద్ధికి సహకరించాలని కోరారు, ఆయన వెంట స్థానిక పంచాయతీ కార్యదర్శి తదితరులు ఉన్నారు.

## మహ్మదాపూర్ ఉన్నత పాఠశాలలు సందర్శించిన ఎంఈఓ



**పానగల్, మేజర్ న్యూస్ :** మండల పరిధిలో మహ్మదాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సాధారణ తనిఖీలలో భాగంగా సోమవారం మండల విద్యాధికారి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాలలో తరగతి గదులకు వెళ్లి విద్యార్థుల విద్యాసామర్థ్యాలను అడిగి తెలుసుకున్నారు, పదవ తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షలకు పట్టుదలతో చదవాలని సూచించారు, అనంతరం పాఠశాల ఉపాధ్యాయులతో సమావేశమై వారికి పలు సూచనలు చేశారు, పాఠశాలలో విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన మధ్యాహ్న భోజనాన్ని ఎంఈఓ లక్ష్మణ్ నాయక్ పరిశీలించారు, విద్యార్థులకు నాణ్యతతో రుచికరంగా మధ్యాహ్నం భోజనాన్ని ఏర్పాటు చేయాలని వంట ఏజెన్సీలకు సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి పరామర్శ



**పానగల్, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని కేతేపల్లి గ్రామంలో అనారోగ్యంతో గ్రామానికి చెందిన అన్మగళ్ళ శంకరమ్మ అనే మహిళ అనారోగ్యం తో మృతిచెందిన విషయం తెలుసుకున్న మాజీ జడ్పిటిసి, ప్రస్తుత వెంగళయపల్లి ఎంపీటీసీ కేతేపల్లి రవి శంకరమ్మ మృతదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు, అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించి మనోధైర్యం కల్పించారు. మాజీ ఎంపీపీ వెంకటేష్ నాయుడు, కాంగ్రెస్ నాయకులు కేతేపల్లి విష్ణు, సిపిఐ నాయకులు శ్రీరామ్, సిపిఐ మండల కార్యదర్శి డంగు కురుమయ్య, నాయకులు హనుమంతు, మాజీ వార్డు సభ్యులు వెంకటేష్, నాగార్జున, టక్కు శ్రీను పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు సరస్వతి విద్యార్థిని ఎంపిక



**వడ్డేపల్లి మేజర్ న్యూస్:** జిల్లాస్థాయిలో సైన్స్ డే ను పురస్కరించుకుని సోమవారం నిర్వహించిన పోటీలలో వడ్డేపల్లి మండలం శాంతినగర్ సరస్వతి విద్యానికేతన్ పాఠశాల పదవ తరగతి విద్యార్థిని సీ .వైష్ణవి చిత్రలేఖనంలో మూడవ స్థానాన్ని సాధించింది. జాతీయ సైన్స్ డే ను పురస్కరించుకొని మన జోగులాంబ గద్వాల్ జిల్లా విద్యాశాఖ నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర స్థాయికి ఎంపికై తన ప్రతిభను చాటుకుంది. దీనికోసం మొదట పాఠశాల స్థాయిలో 07/02/24 నాడు పోటీలను నిర్వహించి అందులోని మొదటి స్థాయి విద్యార్థిని జిల్లా స్థాయికి పంపడం జరిగింది. విజయం సాధించిన విద్యార్థిని వైష్ణవిని పాఠశాల కరస్పాండెంట్ మమత రవి ఉపాధ్యాయులు గోవిందు ,నవీన్, విద్యాసాగర్ ఇతర సిబ్బంది అభినందించారు.

## టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడులలో 6 క్వింటాళ్ల పిడిఎస్ రైస్ పట్టివేత



**మద్దూరు మేజర్‌న్యూస్:** మద్దూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోనీ దోరేపల్లి గ్రామంలో షేక్ బాబా అనే వ్యక్తి చుట్టుపక్కల ఇళ్లల్లో %ూణూ% రైస్ సేకరించి తన ఇంట్లో అక్రమంగా 6 క్వింటాళ్ల పిడిఎస్ రైస్ నిల్వఉంచినందున పక్కా సమాచారంతో టాస్కోఫర్స్ పోలీసులు దాడులు నిర్వహించి పట్టుకొని పోలీస్ స్టేషన్లో అప్పగించడం జరిగింది. సందర్భంగా మద్దూర్ ఏ ఎస్ఐ ఉస్మాన్ మాట్లాడుతూ డిటి పంచనామా అనంతరం షేక్ బాబాపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని తెలిపారు.

## మార్కెట్ చైర్మన్ పై దాడిని ఖండించిన కాంగ్రెస్ పార్టీ

### - అచ్చంపేట మండల పార్టీ అధ్యక్షులు దొడ్ల నరసయ్య యాదవ్



**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బలుస అరుణపై రైతుల ముసుగులో బారాస కార్యకర్తలు దాడి చేసి కాంగ్రెస్ పార్టీపై అభియోగం మోపడం జరిగింది. ఇలాంటి హింసాత్మక సంఘటనలను కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ ప్రోత్సహించదని అచ్చంపేట మండల పార్టీ అధ్యక్షులు దొడ్ల నరసయ్య యాదవ్ అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఆదేశాల మేరకు నిందితులు ఎంతటి వారైనా వారికి కఠిన శిక్ష పడేలా చూస్తామని తెలిపారు దాడి చేసే ఉద్దేశం రైతులకు లేదని ఇదంతా కేవలం సానుభూతి కోసం రైతుల ముసుగులో నాయకులు చేసిన పనే అని తెలిపారు కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి తాలూకా అధ్యక్షులు మహబూబా అలీ, అచ్చంపేట టౌన్ అధ్యక్షులు ఎండి గౌస్ పాష, టౌన్ ఉపాధ్యక్షులు బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మార్కండేయ మహర్షి జయంతి వేడుకలు



**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్ :** భక్త మార్కండేయ శివాలయంలో నేడు మార్కండేయ మహర్షి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శివునికి మార్కండేయునికి పంచామృతాలతో అభిషేకం పుష్పభిషేకం చేశారు. పద్మశాలి కులదైవమైన మార్కండేయ మహర్షి చిన్నతనంలోనే తన భక్తితో పరమశివుని మెప్పించి వరం పొందారని తెలిపారు. పద్మశాలి కులబంధువులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొంది తీర్థ ప్రసాదాలు స్వీకరించారు కార్యక్రమంలో శివాలయ అధ్యక్షుడు వనం పర్వతాలు, కోట కిషోర్, చిలువేరు ధనరాజ్, దాసుపత్రి శకుంతల, వనం వేణు, కర్నాటి నారాయణ, గుజ్జరి నర్సింహ, కుకుడాల శ్రీనివాసులు, పులిజాల అంజని కుమార్, మాకం మల్లయ్య, కుకుడాల సుధాకర్, ఇమ్మడి రమేష్ అర్చకులు చిదంబర శర్మ పాల్గొన్నారు.

## మెగాస్టార్ చిరంజీవిని కలిసి శుభాకాంక్షలు



**గోపాలపేట మేజర్‌న్యూస్:** పద్మ విభూషణ్ మెగాస్టార్ చిరంజీవి నీ గోపాలపేట మండలం చెన్నూరు గ్రామానికి చెందిన జిల్లా అధ్యక్షులు జి నాగరాజు కలిసి శుభాకాంక్షలు తెలిపారు ఆయనతోపాటు రాజు శివశంకర్ కార్తీక్ గద్వాల జిల్లా అధ్యక్షులు బోయ జమ్మన్న తదితరులున్నారు

## పట్టణ ఎస్సైగా కే శ్రీనివాసులు బాధ్యతలు



**గద్వాల మేజర్‌న్యూస్:** శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజా సమస్యల పరిష్కారంలో తమవంతు కృషి చేస్తానని, ఫిర్యాదుదారులు ఇచ్చిన సమాచారం మేరకు కేసులు పరిష్కారానికి ప్రయత్నం చేస్తానని గద్వాల పట్టణ ఎస్సై కే శ్రీనివాసులు తెలిపారు. సోమవారం పట్టణ ఎస్సైగా బాధ్యతలు స్వీకరించారు. ప్రజల్లో అవగాహన కల్పించి, కేసుల పరిష్కరించే దిశగా అవగాహన కల్పిస్తామన్నారు. మాదకద్రవ్యాలతో కుటుంబాలు చిన్నాభిన్నం అయిపోతా యని, వాటికి దూరంగా ఉండాలన్నారు.

## తాసిల్దార్ ఎస్సైకి సన్మానం



**ఉప్పునుంతల,మేజర్ న్యూస్ :** ఇటీవల బదిలీలలో భాగంగా మండలానికి వచ్చి విధులు నిర్వహిస్తున్న మండల తాసిల్దార్ తంబితా రాణికి మండల ఎస్సైగా విధుల్లో చేరిన లెనిన్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కట్ట అనంతరెడ్డితో కలిసి మర్రిపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు పూలమాలలు శాలువలతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విధి నిర్వహణలో అందరికీ అందుబాటులో ఉంటూ నిష్పక్షపాతంగా వ్యవహరించి మంచి పేరు ప్రకాంతలు సాధించాలని వారన్నారు మండలానికి మంచి గుర్తింపు తేవాలని వారన్నారు ఈ కార్యక్రమంలో వారితోపాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మనోహర్ రావు రామచంద్రయ్య ఎంపిటిసి మల్లయ్య వెంకటయ్య యాదవ్ కొమ్ము బాలస్వామి యువ నాయకులు మద్దెల బండ అశోక్ బిసి సంఘం బీసీ సెల్ నాయకులు తిరుపతయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## బాధ్యతలు తీసుకున్న: ఎస్. శేఖర్ గౌడ్



**నారాయణ మేజర్‌న్యూస్:** కోస్గి పోలీస్ స్టేషన్ నూతన %హానూ%గా %హా×% ఎస్ శేఖర్ గౌడ్ సోమవారం బాధ్యతలు తీసుకోవడం జరిగింది. ఇతను ఇంతకుముందు జోగులాంబ గద్వాల జిల్లా, విఆర్ నుండి ఈరోజు బదిలీపై కోస్గి %హానూ% గా రావడం జరిగింది. ఇంతకుముందు కోస్గి ఎస్సైగా ఉన్న %దీ%.శ్రీనివాసులు నారాయణపేట %ఎ=% కు బదిలీ అయ్యారు. నూతన ఎస్ఐ ఎస్ శేఖర్ గౌడ్ మాట్లాడుతూ కోస్గి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ పోలీస్ స్టేషన్ కు వచ్చే పిర్యాదుదారులకు సమన్వయం అందిస్తూ, సమస్యలు పరిష్కరిస్తూ, శాంతి భద్రతలు పరిరక్షించడానికి కృషి చేస్తానని అలాగే చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహించే వారిపై చట్టరీత్యా కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని తెలిపారు.

## ఎస్.ఐ. నాగన్నను, స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసులును మర్యాదపూర్వకంగా కలిసిన జీకేఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు



**దేవరకద్ర మేజర్ న్యూస్:** వనపర్తి జిల్లా కేంద్రంలో ఎస్సైగా సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహించి, ప్రస్తుతం దేవరకద్ర మండల కేంద్రంలో ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన బి.నాగన్నను సోమవారం జీకేఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు మరియు కాంగ్రెస్ నాయకులు కోన రాజశేఖర్ మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా స్పెషల్ ఆఫీసర్ తాసిల్దార్ బి శ్రీనివాసులు నీ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు.

## పొలంలో విద్యుత్ షాక్ తగిలి రైతు మృతి



**రేవల్లి మేజర్ న్యూస్ :** నాగపూర్ గ్రామంలో ఆదివారం విద్యుత్ షాక్ తగిలి రైతు మరణించి నటువంటి విషాదం సంఘటన చోటుచేసుకుంది. వివరాలు స్థానిక రేవల్లి ఎస్ఐ తిరుపతి రెడ్డి కథన మేరకు. నాగపూర్ గ్రామానికి చెందిన దొడ్డి నిరంజన్ 56 సం అనే రైతు శనివారం రాత్రి తన పంట పొలంలో మొక్కజొన్న చేనుకు నీళ్లు పెట్టేందుకు వెళ్ళాడు,నీరు పరబెట్టుటకు కరెంట్ మోటర్ వేసే క్రమంలో షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు అని .అది తెలియని కుటుంబ సభ్యులు ఉదయం నిరంజన్ ఇంటికి రాకపోవడంతో అతని కొడుకు వెంకటేష్ పొలం దగ్గరకు వెళ్లి వెతకగా,అక్కడ మొక్కజొన్న చేనులో విద్యుత్ షాక్ తగిలి తన తండ్రి మృతి చెంది ఉన్నాడని కుమారుడు వెంకటేష్ తెలిపాడు,ఈ మృతి పై రేవల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో, మృతి దేహాన్ని రేవల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం కి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు,పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పజెప్పినట్టు , మృతునికి ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారని ఎస్ఐ తిరుపతి రెడ్డి తెలిపారు.

# నిరంతర ఆధ్యాత్మిక కార్యక్రమాల చేయడం వల్ల పట్టణ ప్రజలందరూ క్షేమం

## - మంత్రాలయం పీఠాధిపతులు శ్రీ శ్రీ సుభదింద్ర తీర్థులు



**ఐజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ తాలూకా ఐజ పట్టణంలో శ్రీ శ్రీ గుంత రామేశ్వర ఆలయంలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలకు హాజరైన మంత్రాలయం పీఠాధిపతులు శ్రీ శ్రీ సుభదీంద్ర తీర్థులు హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భగవంతుని సేవలో భక్తులందరూ తరించాలని అప్పుడే ఆయురారోగ్యాలు సుఖసంతోషాలతో సంపదలతో అందరి జీవితాలు వృద్ధిలోకి వస్తాయని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ప్రతి గ్రామంలో భక్తులందరూ భగవంతుని పట్ల ఆధ్యాత్మిక చింతన మార్గంలో ఉండటంవల్ల అందరూ ఒకరి పట్ల ఒకరు ప్రేమ భావంతో కలిసి జీవించాలని స్వామీజీ తెలియజేశారు. వేల సంవత్సరాల చరిత్ర కలిగిన ఆలయాలకు ప్రసిద్ధి మన భారతదేశం. సంస్కృతి సాంప్రదాయాలు కాపాడడం భక్తులుగా మన అందరి బాధ్యత. పూర్వం మన పెద్దలు సాంప్రదాయాలు పద్ధతులు అనుసరించి కాలానుగుణంగా అన్నిటిని క్రమ పద్ధతిలో చేస్తూ వచ్చారని రాబోయే తరాల వారికి అందించాలని వారి తపన భక్తి భావం చాలా గొప్పదని వారికుండే భక్తి అపారమైందని తెలిపారు. ఇప్పుడున్న యువత భారతదేశ సంస్కృతి సాంప్రదాయాలు తదితర అంశాల పట్ల కుటుంబ పెద్దలు అయినటువంటి తల్లిదండ్రి తెలియజేయాల్సిన అవశ్యకతను ఎంతైనా ఉందని దీనిపై ప్రతి ఒక్కరు దృష్టి సారించాలని అప్పుడే ఈ తరం యువతకు భక్తి మార్గం భగవంతుడు తదితరు అంశాలైనటువంటి సంస్కృతులు సాంప్రదాయాలు అన్ని తెలుస్తాయని ఈ సందర్భంగా తెలియజేశారు. పట్టణ ప్రజలు భక్తి మార్గంలో నిరంతరం ఉండటం వల్ల ఇలాంటి ఆలయాలు అభివృద్ధికి నోచుకుంటున్నాయని వారందరికీ అభినందనలు తెలియజేశారు. అలాగే భగవంతుని కృపా కటాక్షాలు ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు వారందరికీ సిద్ధిస్తాయని అందర్నీ ఆశీర్వదించారు. పట్టణ పల్లె ప్రాంతాలలో ఉన్నటువంటి ప్రసిద్ధ ఆలయాలు ధూప దీపాల కు నోచుకోనటువంటి ఆలయాలు ఎన్నో ఉన్నాయని ఆ ప్రాంత ప్రజలు దానిపై దృష్టి సారించి అందరిని భక్తి మార్గంలో పయనించేటట్లు చేయవలసిన అవశ్యకత ఎంతైనా ఉందని అలాగే రాబోయే తరాలకు భక్తి మార్గాన్ని అనుసరించేటట్లు చేసి యువతను అందర్నీ సరైన మార్గంలో పయనించేటట్లు చేసేది భక్తి మార్గమే కాబట్టి ప్రతి ఒక్కరూ తమకు తోచిన విధంగా ఆలయాల అభివృద్ధికి పాటుపడాలని మంత్రాలయం పీఠాధిపతులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గోపాల్ రెడ్డి కే ఆర్ మహేష్ ఆలయ అర్చకులు రఘు స్వామి వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు బిజెపి జిల్లా అధ్యక్షులు రామచంద్ర రెడ్డి తదితరులు అలాగే మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మహబూబ్‌నగర్ మున్సిపల్ చైర్మన్‌గా ఆనంద్ కుమార్ గౌడ్ - వైస్ చైర్మన్‌గా మహ్మద్ షబ్బీర్ అహ్మద్





**మహబూబ్‌నగర్, మేజర్ న్యూస్:** మహబూబ్‌నగర్ మున్సిపల్ చైర్మన్‌గా ఆనంద్ కుమార్ గౌడ్, వైస్ చైర్మన్‌గా మహ్మద్ షబ్బీర్ అహ్మద్ ను సోమవారం మున్సిపల్ కౌన్సిల్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమావేశంలో మున్సిపల్ కౌన్సిలర్ లు ఎన్నుకున్నారు. 49 మంది కౌన్సిలర్ లు,ఎక్స్ అఫిషియో సభ్యులు స్థానిక శాసన సభ్యులు హాజరు అయ్యారు. 33 మంది సభ్యులు చేతులు లేపి మద్ధతు తెలిపి చైర్మన్ గా ఆనంద్ కుమార్ గౌడ్(కాంగ్రెస్) ని ఎన్నుకోగా,పోటీలో ఉన్న అభ్యర్థి కె వనజ(బి.అర్.ఎస్) కు 14 మంది సభ్యులు మద్దతు తెలుపగా ముగ్గురు బి.జె.పి. సభ్యులు తటస్థంగా ఉన్నారు. వైస్ చైర్మన్ ఎన్నిక కు 47 మంది హాజరు కాగా 30 మంది సభ్యులు మహ్మద్ షబ్బీర్ అహ్మద్ (కాంగ్రెస్) మద్దతు తెలిపి వైస్ చైర్మన్ గా ఎన్నుకున్నారు. రావుల అనంత రెడ్డి (బి.అర్.ఎస్.) కు 14 మంది మద్దతు తెలుపగా ముగ్గురు బి.జె.పి సభ్యులు తటస్థంగా ఉన్నారు. అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) శ్రీ శివేంద్ర ప్రతాప్. కొత్తగా ఎన్నిక అయిన, మునిసిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌తో ప్రమాణ స్వీకారం చేయించారు. గత నెల 27న మహబూబ్ నగర్ మున్సిపాలిటీలో చైర్మన్, వైస్ చైర్మన్ పై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మాణం నెగ్గింది. దీంతో బీఆర్ఎస్ పార్టీ మున్సిపల్ పీఠాన్ని కోల్పోయింది. బీఆర్ఎస్ అసమ్మతి కౌన్సిలర్లను, బీజేపీ, ఎంఐఎం కౌన్సిలర్లను కలుపుకుని, కాంగ్రెస్ అవిశ్వాస ప్రక్రియలో విజయం సాధించింది. మున్సిపల్ కౌన్సిల్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, మున్సిపల్ కమిషనర్ ప్రదీప్ కుమార్, మహబూబ్ నగర్ శాసన సభ్యులు యెన్నం శ్రీనివాస్ రెడ్డి, అధికారులు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# గురుకుల కళాశాల విద్యార్థులకు ఐజిన్ కిట్స్ పంపిణీ



**పాలమూరు మేజర్‌న్యూస్:** జిల్లా కేంద్రంలోని పిల్లలమర్రి సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల విద్యార్థినులకు రెడ్ క్రాస్ చైర్మన్ డా. ఎ.నట్ రాజ్ గారు 200 ఐ.జీన్ కిట్స్ ను సోమవారం అందించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా పరిషత్ చైర్ పర్సన్ శ్రీమతి స్వర్ణ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ గురుకుల విద్యాలయాలకు ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను వినియోగించుకోవాలని,విద్యార్థుల తల్లితండ్రులు ఎంతో కష్ట పడి చదివిస్తున్నారని విద్యార్థులు క్రమశిక్షణతో ఉన్నత విద్యను అభ్యసించి అభ్యసించి ఉన్నత పదవులు పొందాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపల్ డా.జయప్రద మాట్లాడుతూ రెడ్ క్రాస్ సొసైటీ వాళ్ళు చేస్తున్న సేవలను అభినందిస్తూ విద్యార్థులు విలువలతో కూడిన విద్యను అభ్యసించి నప్పుడే మంచి ఫలితాలు సాధిస్తారని తెలిపారు. ఇష్టంతో చదువుకుంటే కష్టం కాదని విద్యార్థులు బాగా చదివి మంచి పలితాలు తీసుక రావాలన్నారు. రెడ్ క్రాస్ చైర్మన్ నటరాజు మాట్లాడుతూ పేద విద్యార్థులకు ప్రభుత్వ పరంగా ఉన్నత విద్యలో సీట్ సాధిస్తే రెడ్ క్రాస్ సొసైటీ విద్యార్థులకు అండదండగా ఉంటుందన్నారు. త్వరలోనే ఈ కళాశాలలో సి.పి.ఆర్.శిక్షణ కూడా ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలోరెడ్ క్రాస్ మెంబర్ బాబుల్ రెడ్డి గారు వైస్ ప్రిన్సిపల్ విజయలక్ష్మి ,రావూరి వనజ అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## యేసు క్రీస్తు మార్గంలో నడుద్దాం : ఆచార్య సిలువ గంటి



**పాలమూరు మేజర్ న్యూస్ :** యేసు క్రీస్తు మార్గంలో నడుద్దామని హైదరాబాద్ కు చెందిన ఆచార్య రెవరెండ్ సిలువ గంటి అన్నారు. జిల్లా కేంద్రం సద్దల్ గుండ్ లోని రక్షణ దుర్గం. జీసస్ పవర్ అపోస్తలిక్ మినిస్ట్రీస్ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం దైవసేవకుల సహవాసము ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా వేదిక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆచార్య సిలువగంటి క్రీస్తు సందేశం ఇచ్చారు. యేసు క్రీస్తు నిజమైన రక్షకుడని, ఆ ప్రేమతో మనం జీవించాలని ఐక్యత తో నడుచుకోవాలన్నారు. దేవుడి రాక, క్రీస్తులో దాగివున్న ఏడుదీప స్తంభాల గురించి వివరించారు. ఆయన వ్యాఖ్యానము చేసిన గ్రంథాలను అందజేశారు. సమావేశానికి ఉమ్మడి జిల్లా నుంచి 70కిపైగా పాస్టర్లు హాజరయ్యారు. దాసరి శామ్యూల్, దాసరి సుందర్, ప్రేమ్ రాజ్, పీఏ దేవదాస్, విజయ్ భాస్కర్, మునీందర్, ప్రభాకర్, ఆశీర్వాదం, ఎస్.ప్రకాశ్, సురేష్, రాజారత్నం, తిమోతి యోహాన్, రమేష్, రవికుమార్, జీవన్ అబ్రహం, డీఆర్ వి ప్రసాద్, కొండన్న, వీఏఎస్ ప్రసాద్ పాల్గొన్నారు.

## ఫిర్యాదులపై వెంటనే చర్యలు తీసుకోవాలి - జిల్లా ఎస్పీ రక్షిత కె.మూర్తి

**వనపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** శాంతిభద్రతల పరిరక్షణ లో భాగంగా ప్రజల సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ చిత్తశుద్ధితో పనిచేస్తుందని, బాధితులకు అండగా ఉంటూ ఫిర్యాదులపై వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి అన్నారు. సోమవారం వనపర్తి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్.పి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రజావాణి కి జిల్లా నలుమూలల నుండి మొత్తం 07 ఫిర్యాదు దారులు వచ్చి ఫిర్యాదులను అందించారు. ప్రజావాణికి భార్యాభర్తల ఫిర్యాదులు 02, భూతగాదా ఫిర్యాదులు 05 మొత్తం 7 ఫిర్యాదులు అందాయని తెలిపారు.

## ప్రజల్లో ఉండి ప్రజా సమస్యలపై పోరాడండి

### - మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** బిఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోయిందని నిరుత్సాహపడకుండా ప్రజల్లో ఉండి ప్రజా సమస్యలపై పోరాడాలని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచులకు సూచించారు. సోమవారం పట్టణంలోని సికెఆర్ గార్డెన్లో నియోజవర్గలోని అన్ని మండలాల బిఆర్ఎస్ పార్టీ సర్పంచులకు, పాలకవర్గానికి సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు, ఈ కార్యక్రమానికి మాజీ మంత్రితో పాటు మాజీ ఎమ్మెల్యేలు జైపాల్ యాదవ్ గువ్వల బాలరాజు హాజరయ్యారు, ఈ సందర్భంగా మాజీ సర్పంచులను, పాలకవర్గాన్ని శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించి మెమొంటో బహుకరించారు, ఈ కార్యక్రమంలో మండలాల నాయకులు, బిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చేనేత రంగాన్ని అన్నీ విధాల కాంగ్రెస్ పార్టీ ఆదుకుంటుంది

### - జిల్లా పరిషత్ చైర్ పర్సన్ సరిత తిరుపతయ్య



**గద్వాల మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండల పరిధిలోని అరగిద్ద గ్రామంలో చేనేత కుటుంబాలను పలకరించారు చేనేత కేవలం భౌతిక వృత్తే కాకుండా, కళాత్మకంగా, నైపుణ్యంతో కూడిన పని కావడంతో దీనిని నేర్చుకోవడానికి ఎక్కువ సమయం కేటాయించాల్సి వుంటుంది. చేనేత కుటుంబ సభ్యులే ఎక్కువగా ఈ కళను నేర్చుకుంటారన్నారు. హెచ్ డబ్ల్యుసిఎస్ ఆరగిద్ద సొసైటీ లిమిటెడ్ ఆరగిద్ద సొసైటీ ప్రెసిడెంట్ ఎం నర్సప్ప, సెక్రెటరీ %+% నరసన్న, డైరెక్టర్‌ఎండీ మజీద్,మాజీ సర్పంచ్ నరసింహులు, మాజీ సర్పంచ్ హనుమన్న, మాజీ ఎంపీటీసీ అహ్మద్ అలీ, గోపాల్ రెడ్డి, యువ నాయకులు బాలకృష్ణ,వల్లి సాబ్, కృష్ణయ్య గౌడు, సద్దల పార్వతన్న, గురప్పగాళ్ల నర్సింహులు, ఎండీ షేఫీ, అడవిల సవారీ, పాల్గొన్నారు.

## ఇళ్లకు వెళ్లే దారేది?

### - మురుగు కాల్వలు లేక కాలనీవాసుల అవస్థలు
### - ప్రధాన సి సి రోడ్డుపైనే మురుగునీరు



**ఉండవెల్లి మేజర్‌న్యూస్:** మండలపరిధిలోని కంచుపాడు గ్రామంలో ప్రధాన సిసి రోడ్డు పై మురుగునీరు ప్రవహిస్తుండడంతో గ్రామస్తులు, వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. బిక్కుబిక్కుమంటూ జీవనం సాగిస్తున్నారు. ఈ దారి మీదుగా ప్రధాన ఆలయాలు, మసీదులు ఉన్నాయి. ఇంత ప్రముఖ ఆలయాలకు వెళ్లే మార్గంలో మురుగు కాలువలు లేకపోవడంతో ఇళ్లలోని మురుగునీరు రోడ్డుపై ప్రవహిస్తూ దుర్వాసన చెందుతుంది. పట్టించుకోవాల్సిన అధికారులు చోద్యం చూస్తున్నారు. రోడ్డు పక్కన డ్రైనేజీ కాలువలు వచ్చిన వాటిని గ్రామ పంచాయతీ పట్టించుకోవడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఆ గల్లీలో నివసిస్తున్న ప్రజలు మురుగునీరు ఉండటంతో మా తలరాతలు ఇంతేనంటూ కాలం గడుపుతున్నారు. పగలు రాత్రి తేడా లేకుండా దోమల దాడి చేసి రోగాల బారిన పడితే ఏంటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఈ అస్తవ్యస్త డ్రైనేజీ కార ణంగా స్థానికులు ప్రతిరోజు మురుగునీటి మధ్య సహజీవనం సాగిస్తున్నారు. అధికారులు మాత్రం ఇలాంటి వాటిపై ఏమాత్రం దృష్టి పెట్టడం లేదని ఆరోపణలు నింపిస్తున్నాయి. ఎవరైనా ప్రజలు అధికార దృష్టికి తీసుకెళ్లిన వారి నుంచి ఎలాంటి స్పందన కనిపించడం లేదు. ఇప్పటికైనా అధికారులు, నాయకులు స్పందించి వెంటనే డ్రైనేజీ నిర్మాణం చేపట్టి మురుగునీరు నిల్వ లేకుండా చూడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్ పై దాడిని ఖండించిన ఆర్యవైశ్య మహాసభ

### -నింధితులను అరెస్ట్ చేసే వరకు పోరాటం ఆగదు





**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** అచ్చంపేట పట్టణంలోని మార్కెట్ యార్డ్ లో చైర్మన్ అరుణపై జరిగిన దాడికి నిరసనగా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో స్థానిక వాసవీ మాత దేవాలయంలో సమావేశం నిర్వహించి అక్కడి నుండి ర్యాలీగా ఆర్డీవో కార్యలయం దగ్గరకు చేరుకొని ఆర్డీవో కి వినతి పత్రం ఇచ్చిన అనంతరం అంబేద్కర్ కూడలి దగ్గర రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించారు అక్కడి నుండి పోలీస్ స్టేషన్ లో సిఐ కి వినతి పత్రాన్ని ఇచ్చిన తర్వాత అక్కడి నుండి నేరుగా చైర్మన్ అరుణ ఇంటికి వెళ్లి పరామర్శించిన తర్వాత వాసవి మాత దేవాలయానికి చేరుకొని మళ్ళీ సమావేశం నిర్వహించి తదుపరి కార్యచరణపై చర్చించడం జరిగింది ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ విద్యాకమిటి చైర్మన్ మిడిదొడ్డి శ్యామ్ సుందర్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బచ్చు రామకృష్ణ మాజీ అధ్యక్షులు చంద్రకుమార్ జిల్లా ప్రధాన కార్యదర్శి కలిమిచెర్ల రమేష్ కొత్తకోట గుంత మౌనిక జిల్లా అధ్యక్షురాలు పాపిశెట్టి సౌజన్య ట్రెజరర్ సంధ్యారాణి గుండా ప్రసన్న జిల్లా రాజయ్య మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి మధు ఉప్పు ఆంజనేయులు సత్యనారాయణ వెంకట రమణ వంగూర్ మండల ప్రెసిడెంట్ మెడిశెట్టి సురేష్ అచ్చంపేట మండల అధ్యక్షుడు ఆకుతోట లక్ష్మీనారాయణ కందికొండ శ్రీధర్ వడకట్టు వినోద్ యువజన అధ్యక్షులు చిత్తనూరి శ్రీకాంత్ మహిళా సంఘం అధ్యక్షురాలు చిత్తనూరు కల్పన పోలిశెట్టి నరేష్ వర్తక సంఘం అధ్యక్షులు కటకం ప్రకాష్ దర్శి సాయి రాజ్ వీర బొమ్మ కవిత పెద్ది ప్రియాంక మెడిశెట్టి అనూష కామిశెట్టి శ్రీనివాస్ బిక్కుమండ్ల వెంకటేష్ ఒరుగంటి సాయి సాయిరాం జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు, మండలం ఆర్యవైశ్య సంఘం నాయకులు ఆర్యవైశ్య అనుబంధ సంస్థలు సభ్యులు పాల్గొన్నారు.

## జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మార్చి 9 నా లోక్ అదాలత్ : జిల్లా జడ్జి మహమ్మద్ రఫీ



**నారాయణపేట మేజర్ న్యూస్ :** నారాయణపేట జిల్లాలోని అన్ని న్యాయస్థానాలలో జాతీయ లోక్ అదాలత్ నిర్వయించడం జరుగుతుంది. నారాయణపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ తెలిపారు. ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకుంటే కేసులు త్వరగా పరిష్కారమై సత్వర న్యాయం అందుతుందని తెలిపారు. తమ కేసులను రాజీ కుదుర్చుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ జాతీయ లోక్ అదాలత్ లో రాజీపడదగు క్రిమినల్, సివిల్ కేసులు, భూ తగాదాల కేసులు, మోటార్ వెహికిల్ యాక్సిడెంట్ కేసులు, వివాహ, కుటుంబ తగాదా కేసులు, టెలిఫోన్, బ్యాంకు, చెక్ బౌన్స్, ఎలక్ట్రిసిటీ చిట్ ఫండ్, ఇన్సూరెన్స్ కేసులు, ఎక్సైజ్ కేసులు, విద్యుత్ చోరీ, కన్సూమర్ ఫోరమ్ కేసులు, ట్రాఫిక్ ఈ ఛాలన్ కేసులు, ప్రీ లిటిగేషన్ కేసులు ఇతర రాజీపడదగు కేసులను ఇరుపక్షాల అంగీకారంతో పరిష్కరించుటకు సిద్ధంగా ఉన్నామని ఆయన తెలిపారు. జాతీయ లోక్ అదాలత్ లో రాజీపడదగు కక్షిదారులు తమ తమ కేసుల వివరాలను సంబంధిత కోర్టులలో తెలియపరిచి, రాజీ కుదుర్చుకుని, కోర్టుల చుట్టూ తిరగకుండా ప్రశాంతమైన జీవనాన్ని కొనసాగించాలని తెలిపారు. రాజీపడదగు కక్షిదారులు తమ – న్యాయవాదులతో కోర్టులకు నేరుగా హాజరు కావాలని జిల్లా వ్యాప్తంగా రాజీపడదగు పెండింగ్ కేసులను పరిష్కరించుటకు తగినన్ని బెంచీలను ఏర్పాటు చేసి, కక్షిదారుల సమయం వృధా కాకుండా, ఎటువంటి నిరుత్సాహానికి గురికాకుండా, వీలైనంత త్వరలో కేసు పరిష్కరించబడేలా చర్యలు చేపడతామని తెలిపారు. రాజి మార్గమే రాజ మార్గం వివాదాలను విడనాడదం మెరుగైన సమాజాన్ని నిర్మిద్దాం. ఈ జాతీయ లోక్ అదాలత్ విజయవంతం చేయడంలో ప్రతీ ఒక్కరు తమవంతుగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం చేయడానికి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సహకరించి, కక్షిదారులకు లోక్ అదాలత్ వలన కలిగే మేలును మీ వంతుగా, మీ శైలిలో తెలపాలని ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి కోరారు. లోక్ అదాలత్ పట్ల ఎటువంటి సలహాలకైనా, సందేహాలకైనా, ఏదేని న్యాయ సహాయం కోసమైనా న్యాయసేవాధికార సంస్థ ను ఆశ్రయించి, ఉచిత న్యాయ సలహాలు, సూచనలు పొందాలని తెలిపారు. లోక్ అదాలత్ పట్ల మరింత సమాచారం కోసం 08506281129 నంబర్ కు కాల్ చేసి, సందేహాలను నివృత్తి చేసుకోవాలని ఆయన తెలిపారు.

## సేవాలాల్ మహారాజ్ 285వ ఉత్సవాలకు కలెక్టర్ రవి నాయక్‌కు ఆహ్వానం



**నవాబ్‌పేట మేజర్‌న్యూస్ :** మండలస్థాయి సేవాలాల్ జయంతి మహాభోగ్ భండార్ కార్యక్రమానికి మహబూబ్నగర్ జిల్లా కలెక్టర్ గుగులోత్ రవినాయక్‌ను ఉత్సవ కమటీ–నవాబుపేట తరుపున ఆహ్వానించారు. ఉత్సవ కమటీ అధ్యక్షులు విస్లావత్ తులసీరామ్ నాయక్, ప్రధాన కార్యదర్శి మూడవత్ సంతోష్ నాయక్,గౌరవ అధ్యక్షులు నీలియా నాయక్, భాస్కర్ నాయక్, ఉపాధ్యక్షులు గోపాల్ నాయక్,శంకర్ నాయక్,కొల్లూర్ ఠాగూర్ నాయక్, ఊరంచు తండా కార్బరీ రాములు నాయక్,మాజీ ఉపసర్పచ్ శంకర్ నాయక్, రాములు బంజారా యంగ్ స్టార్ నాయకులు బాలు నాయక్,ప్రకాష్ నాయక్ పాల్గొన్నారు.

## ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి

### - జిల్లా కలెక్టర్ జి రవి నాయక్




**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** ప్రజావాణిలో ప్రజల నుండి స్వీకరించిన వినతులు సత్వరం పరిష్కరించాలని అధికారులను జిల్లా కలెక్టర్ జి. రవి నాయక్ అధేశించారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయం లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి జిల్లా కలెక్టర్ వినతులు స్వీకరించారు. ప్రజావాణిలో 63 వినతులు అందాయని,వినతులు సంబంధిత అధికారులు పరిశీలించి వెంటనే పరిష్కారం చేయాలని సూచించారు. వినతుల్లో ఎక్కువగా భూములకు సంబంధించినవి, ఉపాధి, ఉద్యోగం, వ్యక్తిగతంతో పాటు, వివిధ సమస్యలను పరిష్కరించాలని, పలువురు అభ్యర్థించారు. సమావేశంలో జిల్లాకలెక్టర్‌తో పాటు అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం. మోహన్‌రావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

వనపర్తి జిల్లా : కొత్తకోట, మదనాపురం, ఆత్మకూర్, అమరచింత, పెబ్బేర్ రూరల్, ఖిల్లాఘణపురం, ఏదుల

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
9948271112,
7702532903